సమస్యల పరిష్కార వేదికగా మారిన... ప్రజా దర్బార్

-అర్హులందరికి సంక్షేమ ఫలాలు : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ప్రజా దర్బార్ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

రేణిగుంట, నవంబరు 5 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా మండల కేంద్రాల్లోచేపట్టిన ప్రజా దర్బార్ మంగళవారం రేణిగుంట ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించారు. ప్రజా దర్బార్‌కు విచ్చేసిన ఎమ్మెల్యే టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో స్వాగతం పలికి ప్రజా దర్బార్ వరకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. మార్గమద్యంలో ఎమ్మెల్యే రాజ్యాంగ నిర్మాత డా. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన ప్రజా దర్బార్‌కు విశేష స్పందన లభించింది. ప్రజా దర్బార్ ప్రజా సమస్యల పరిష్కార వేదికగా మారింది. పార్టీలకతీతంగా ప్రజలు ప్రజా దర్బార్‌కు వచ్చి తమ సమస్యలను ఎమ్మెల్యేకు తెలియజేశారు. ప్రజలు ఇచ్చిన అర్జీలను ఎమ్మెల్యే స్వీకరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అర్హులందరికి సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు. రేణిగుంటలో మరి కొద్ది నెలలో అన్న క్యాంటిన్ ఏర్పాటు చేస్తామని, హైదరాబాద్ లాగా హైడ్రా తరహా ప్రణాళికతో ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతామన్నారు. వైసీపీ నేత రోజాపై విమర్శలు గుప్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ల్యాంప్రసాద్, ఎంపీడీవో విష్ణు చిరంజీవి, అర్బన్ఎస్ఐ అరుణ్ కుమార్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులతో పాటు తిరుపతి పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షుడు చెర్లోపల్లి సుబ్రహ్మణ్యంరెడ్డి, రేణిగుంట మండల టీడీపీ అధ్యక్షుడు మునిచంద్రారెడ్డి, రేణిగుంట పట్టణ టీడీపీ అధ్యక్షుడు మహబూబ్ బాషా, టీడీపీ సీనియర్ నేతలు వెంకటేష్ చౌదరి, మునస్వామినాయుడు, చిన్నారెడ్డి, డి.పుష్పనాథం, మునీర్ జీకే, జ్యోతినారాయణ, మల్లికార్జున్‌రెడ్డి, నాగ సుబ్రహ్మణ్యంరెడ్డి, భాస్కర్ యాదవ్, నెల్లూరు సుబ్రహ్మణ్యం, కన్నన్‌రెడ్డి, అఫ్రోజ్, నవాబు, దేవళ్ళ రమణ, బుజ్జినాయుడు, టీడీపీ యువ నేతలు, ఎం.జి.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు

బ్రెస్ట్ క్యాన్సర్ స్వియ పరీక్ష పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

తిరుపతి కార్పొరేషన్, నవంబర్ 5 ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే దిశగా కృషి చేస్తోందని జిల్లాలోని అన్ని ఆసుపత్రుల్లో నాణ్యతతో కూడిన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవల సదుపాయాలు కల్పనపై రుయా, స్విమ్స్, బర్డ్, మెటర్నటీ, అశ్విని ఆసుపత్రుల సూపరింటెండెంట్‌లతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజు చికిత్స నిమిత్తం ఇతర ప్రాంతాల నుంచి ఆసుపత్రికి పేషెంట్లు రావడం జరుగుతుందని వారికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రభుత్వం అందించే పథకాలపైన వారికి అవగాహన కల్పించి ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచితంగా వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మలేరియా, కలరా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలకుండా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా.శ్రీహరి, డిసిహెచ్ఎస్ ఆనంద మూరి, రుయా, స్విమ్స్, ఈఎస్ఐ, అరవింద్ ఐ హాస్పిటల్, మెటర్నిటీ టిటిడి అశ్విని ఆసుపత్రుల సూపరింటెండెంట్‌లు డా.రవిప్రభు, డా.రామ్, డా.శ్రీధర్, డా. అశోకవర్ధన్, డా పార్థసారథి, డా. కుసుమ కుమారి, డిఐఓ డా. శాంత కుమారి, జిల్లా మలేరియా అధికారి డా. రూప్ కుమార్, ఎన్డీఆర్ వైద్య సేవ ట్రస్ట్ కోఆర్డినేటర్ రాజశేఖర్, జిల్లా ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ మేనేజర్ శివకుమార్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించాలి : మహిళలకు బ్రెస్ట్ క్యాన్సర్ పై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్ స్వియ పరీక్ష పోస్టర్లను ఆరోగ్యశాఖ, పరివర్తన స్వచ్ఛంద సేవ సంస్థ ప్రతినిధులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాన్సోరియమ్ ఆఫ్ హెల్త్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంస్థ పరివర్తన స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా వ్యాప్తంగా మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్ నివారణకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మహిళలు బ్రెస్ట్ క్యాన్సర్ లక్షణాలు ఉన్నవారు స్వియ పరీక్ష చేసుకుని దగ్గర్లో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్‌లో ఉచితంగా పరీక్షలు చేసుకుని చికిత్స పొందాలని, అలాగే ప్రతి మహిళ తమ ఆరోగ్య సంరక్షణ కోసం బ్రెస్ట్ క్యాన్సర్ హెల్ప్ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని తద్వారా మరింత అవగాహన చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంఎచ్ఓ డా. శ్రీహరి, స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి అమర్నాథ్, ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రతిష్టాత్మకంగా స్పోర్ట్స్ పాలసీ రూపకల్పన

క్రీడల పట్ల చిత్తశుద్ధిని నిరూపించిన సిఎం -సమర్ధవంతంగా పాలసీని అమలు చేస్తాం - శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు

తిరుపతి క్రీడ, నవంబర్ 5 ప్రభాతవార్త : దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా స్పోర్ట్స్ పాలసీని రూపొందించామని, స్పోర్ట్స్ పాలసీలను ఆమోదించి క్రీడల పట్ల తనకున్న చిత్తశుద్ధిని సిఎం నారా చంద్రబాబు నాయుడు నిరూపించుకున్నారని ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ (శాప్) చైర్మన్ అనిమిని రవి నాయుడు పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యదర్శి వాడరేవు వినయ్ చంద్‌ని శాప్ చైర్మన్ వెలగపూడిలోని సచివాలయంలో మంగళవారం కలిసారు. ఈ సందర్భంగా వారిరువురూ స్పోర్ట్స్ పాలసీపై చర్చించారు. రాష్ట్రాన్ని క్రీడా కేంద్రంగా మార్చేందుకు సిఎం చంద్రబాబు నాయుడు నాలుగు నాలుగు లక్ష్యాలతో రూపొందించిన స్పోర్ట్స్ పాలసీ నిర్వహణపై సమీక్షించారు. సిఎం ఆలోచనలకు అనుగుణంగా నూతన క్రీడా విధానాలను సమర్ధంగా నిర్వహించేందుకు అన్ని క్రీడా సంఘాలు, ఫెడరేషన్లను సమన్వయం చేసుకుని ముందుకెళ్లాలన్నారు. దీనికి సంబంధించి శాఖాపరంగా చేపట్టాల్సిన లక్ష్యాలు, నిర్వర్తించాల్సిన విధానాలపై చర్చించారు.

భగవంతుని సేవకుడిగా బిఆర్ నాయుడు

-నేడు 54వ టిటిడి బోర్డు ప్రమాణస్వీకారం

తిరుమల,నవంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి: భగవంతుని సేవకుడిగా భక్తులకు తనవంతు నిస్వార్థ, నిజాయితీ అంకితభావ సేవలందించడమే ప్రధాన ధ్యేయమని 54వ నూతన ధర్మకర్తలమండలి ఛైర్మన్ బిఆర్ నాయుడు తెలిపారు. బుధవారం ఉదయం నూతన బోర్డు ప్రమాణస్వీకారం చేయనుంది. 29మంది సభ్యులున్న ఈ బోర్డులో బుధవారం ఛైర్మన్ బిఆర్ నాయుడుతోబాటు 15మంది సభ్యులు ప్రమాణస్వీకారం చేస్తున్నారు. వీరంతా ఇప్పటికే కుటుంబ సభ్యులతో మంగళవారం రాత్రికి తిరుమలకు చేరుకోవడంతో పద్మావతి విశ్రాంతి భవనం ప్రాంతం పూర్తిగా నూతన బోర్డుసభ్యులతో సందడిగా మారింది. సాయంత్రం తిరుమలకు చేరుకున్న నూతన టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు గాయత్రి అతిథిగృహం వద్ద డిప్యూటీ ఈఓ భాస్కర్, విజిఓ సురేంద్ర పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు.

ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తారా!?

తిరుమల కొండపై కీలక నిర్ణయాలు దిశగా అడుగులు పడనున్నాయా!ఇప్పటికే వ్యవస్థ నిర్వీర్యం అయ్యి తిరుమల పవిత్రతను దెబ్బతీశారనే ఆరోపణలతో పూర్తిస్థాయిలో వ్యవస్థలో కీలక ప్రక్షాళన చేపడతారా అనే ప్రశ్నలకు టిటిడిలో అవుననే సమాధానం వినిపిస్తోంది. శ్రీవేంకటేశ్వరస్వామి పవిత్రతను మరింతగా కాపాడేందుకు నూతనంగా ఏర్పాటుకానున్న ధర్మకర్తలమండలి కీలక నిర్ణయాలు తీసుకుని, ఆదిశగా పూర్తిస్థాయిలో ప్రక్షాళనకు చర్యలు తీసుకోనుందనే విషయం వినిపిస్తోంది. ఇప్పుడు ఈ విషయాలన్నీ టిటిడి బోర్డు ఛైర్మన్‌గా నియమితులైన బిఆర్ నాయుడు కూడా తన అనుచరులతో, మఠాధిపతులు, పీఠాధిపతులతో చర్చించి ఆ దిశగా అడుగులేసేందుకు సన్నద్ధమవుతున్నారనేది తెలుస్తోంది. స్వామివారిపై భక్తివిశ్వాసాలు ఉన్న నాయుడు టిటిడి నుండి రూపాయి కూడా తీసుకోబోనని, తన డబ్బులతోనే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలో టిటిడి పాలన వ్యవహారాలు భ్రష్టుపట్టించారనే ఆవేదన కూడా వెలిబుచ్చారంటే పరిస్థితి ఏంటనేది తెలుస్తుంది. శ్రీవేంకటేశ్వరస్వామి ప్రథమసేవకుడిగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత వారంరోజుల్లో టిటిడిలో కీలక ప్రక్షాళన చేపట్టేందుకు కూడా ఆయన కార్యాచరణ రూపొందించుకున్నారనేది తెలుస్తోంది. తిరుమల పవిత్రతను, దేవుని మహిమలను కాపాడాలనే సంకల్పంతో ఆయన వస్తున్నారు.

మా అధికారాలు ఏమైయ్యాయి...?

-అధికార పార్టీ నేతలకే అన్ని అధికారాలు ఉంటే మాకు పదవులెందుకు -ఆగ్రహం ప్రదర్శించిన ఎంపీపీ, జడ్పీటీసీ, సర్పంచ్, ఎంపీటీసీలు -రసాభాసగా మండల సర్వసభ్య సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ, ఎంపీడీవో

నగరి, నవంబరు 5 ప్రభాతవార్త: స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వెలుగు మీటింగ్ హాలులో నిర్వహించిన సర్వసభ్య సమావేశం రసాభాసగా కొనసాగింది. మీటింగ్ ప్రారంభం నుంచి ఎంపీపీ, వైస్ఎంపీపీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఎంపీడీవో సతీష్ వ్యవహారశైలిపై విరుచుకుపడ్డారు. ఎంపీపీ భార్గవి మాట్లాడుతూ మండల పరిషత్ ప్రథమ పౌరులైన తనకు మండల కార్యాలయంలో జరిగే ఏ సమాచారం అందడం లేదన్నారు. ఏ పనులు ఎవరికి కేటాయిస్తున్నారో, విధుల నుంచి ఎవరిని తీసేస్తున్నారో, ఎవరిని ఉంచుకుంటున్నారో... ఎక్కడెక్కడ ఏ పనులు జరుగుతున్నాయో తెలియడం లేదన్నారు. మండల సర్వసభ్య సమావేశాన్ని కూడా తాను ఫోన్ చేసి తెలుసుకోవాల్సిన పరిస్థితి ఎదురైందన్నారు. తాము కూడా ప్రజలు ఎన్నుకుంటే వచ్చిన ప్రజా ప్రతినిధులమే అని మా అధికారాలు ఏమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో తాము ఉత్సవ విగ్రహాలుగా మారిపోయామన్నారు. గత ఎంపీడీవో రెజల్యూషన్ ఇచ్చిన బిల్లులు ఎందుకు ఇవ్వలేదన్నారు. నిధులు లేకుండా ప్రాధాన్యత ప్రాతిపదికనైనా చెల్లించాలన్నారు. దీనిపై ఎంపీడీవో సమాధానమిస్తూ గత ఎంపీడీవో రెజల్యూషన్ ఇచ్చినందున కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి బిల్లులు చెల్లిస్తానన్నారు. దీనిపై సభ్యులందరూ ఆగ్రహం ప్రదర్శించారు. గత సమావేశంలో చేసిన రెజల్యూషన్ ఈ సమావేశానికి కలెక్టర్ వద్దకు ఎందుకు తీసుకెళ్లాలో చెప్పాలంటూ ఎంపీడీవోను ప్రశ్నించారు. సర్పంచ్ పరంధామన్ మాట్లాడుతూ మండలంలో సర్పంచ్ చేసిన పనులకు బిల్లులు ఇవ్వాలంటే స్థానిక అధికార పార్టీ నేతలు సిఫారసు చేయాలని ఎంపీడీవో తమకు ఆదేశాలు ఇచ్చారని పంచాయతీ కార్యదర్శులు చెబుతున్నారన్నారు. ఎంపీడీవో అధికారిగా వ్యవహరిం చడం లేదని అధికార పార్టీ నేతగా వ్యవహరిస్తున్నా రన్నారు. ఎంపీడీవో అధికారిగా వ్యవహరించడం లేదని అధికార పార్టీ నేతగా వ్యవహరిస్తున్నారన్నారు. మినీ గోకులం షెడ్లకు లబ్దిదారులను ప్రాతిపదికన ఎంపిక చేశారంటూ ఎంపీడీవోను నిలదీశారు. పచ్చ పార్టీ నేతలకే అన్ని అధికారాలు ఉంటే మాకు పదవులెం దుకు, ప్రజలు మాకు ఓట్లు వేసిందేనికి అందరిని తొలగించి మీరే పాలించుకోండంటూ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సమావేశాన్ని బహిష్కరించేందుకు ప్రయత్నించారు. జడ్పీటీసీ సభ్యులు గాంధీ మాట్లాడుతూ ఏకపక్షంగా అధికారులు వ్యవహరిస్తే ఏ సమావేశం సక్రమంగా జరగదన్నారు. పెద్ద ఎత్తున నిరసనలకు దిగాల్సి వస్తుందన్నారు. రోడ్డుపై బైఠాయించి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తామన్నారు. ఇకపై ఇలాంటి సమస్యలు తలెత్తదని ఎంపీడీవో హామీ ఇస్తే ప్రస్తుత సమావేశం కొనసాగుతుందన్నారు. వారం లోపు బిల్లులు చెల్లిస్తానని, ఎంపీడీవో హామీ ఇవ్వడంతో సమావేశం కొనసాగించారు. సమావేశంలో వైస్ ఎంపీపీలు వెంకటలక్ష్మి, కన్నియ ప్ప, డీటీ మేఘవర్ణం, కో-ఆప్షన్ సభ్యులు దస్తగిరి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రైవేట్ మద్యం షాపులకు... రెగ్యులర్ లైసెన్సులు మంజూరు

- బెల్ట్‌షాప్‌లు నిర్వహిస్తే కఠిన చర్యలు - కర్ణాటక మద్యంపై గట్టి నిఘా!
- ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ విజయశేఖర్

కుప్పం, నవంబర్ 5 ప్రభాతవార్త : చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ప్రైవేట్ మద్యం దుకాణాలకు సంబంధించి ప్రొవిజినల్ లైసెన్సు గడువు ఈనెల 7వ తేదితో ముగియనున్న నేపథ్యంలో రెగ్యులర్ లైసెన్సులు మంజూరు చేస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమీషనర్ విజయశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంఆర్‌పి ధరలకే మద్యం విక్రయాలు జరిగేలా చర్యలు చేపట్టామన్నారు. అలాగే షాపుల ఎదుట ధరల పట్టిక ఏర్పాటు చేయిస్తున్నట్లు తెలిపారు. మద్యం విక్రయాలపై సైతం తమ శాఖ అనుమానం ఉన్న చోట మద్యం కొనుగోళ్లు చేసి పరిశీలిస్తోందన్నారు. ప్రైవేట్ మద్యం దుకాణదారులు నిబంధనల మేరకు లోబడే దుకాణాలు నిర్వహించాలన్నారు. మద్యం దుకాణాలు, బెల్ట్‌షాపుల నిర్వహణపై ఫిర్యాదులకే త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా టోల్‌ఫ్రీ నెంబరును ప్రభుత్వం అందుబాటులో తీసుకువస్తోందన్నారు. ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చాక గీత కార్మికులకు నిబంధనలకు లోబడి మద్యం షాపులు కేటాయించడం జరుగుతుందన్నారు. సమావేశంలో ఎక్సైజ్ సిఐ నాగరాజ, ఎస్సై మోహన్‌బాబు పాల్గొన్నారు.

వ్యవసాయ పరపతి సంఘాలు...

బలోపేతంకు చర్యలు

- అధికారులకు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశం

పరపతి సంఘాల అభివృద్ధిపై అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్

చిత్తూరు, నవంబర్ 5 ప్రభాతవార్త: జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలను బలోపేతం చేయడానికి పక్కా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మంగళవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ అధ్యక్షతన జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 3.60 లక్షల మంది రైతులు వుండగా అందులో 1.90 లక్షల మంది రైతులు మాత్రమే ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల్లో సభ్యత్వం కలిగి వున్నారన్నారు. రైతులు వారికి అవసరమైన ఎరువులు, విత్తనాలు, ఇతర సంబంధిత సామాగ్రి సంబంధిత సంఘాల ద్వారా పొందుతున్నారని, అలాగే రైతులకు పంట సాగుకు అయ్యే మొత్తాలను సైతం సహకార సంఘాలు రుణాలుగా రైతులకు మంజూరు చేస్తున్నాయన్నారు. ఈ సంఘాల ద్వారా రైతులకు బహుళార్థక సేవలను అందించడానికి కృషి చేయాలన్నారు. రైతులకు సంబంధించిన విషయాలతో పాటు ఇతరత్రా వ్యాపారాలు నిర్వహించుకోవడానికి అవసరమైన ఆర్థిక సహాయంను నాబార్డు ద్వారా పొందే వెసులుబాటును రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా నాబార్డు నిధులతో నిర్మించిన గోడౌన్లను నిరుపయోగంగా కాకుండా వ్యవసాయ అనుబంధ శాఖలకు, ఐసిడిఎస్, హౌసింగ్ శాఖలకు అవసరమైన సామాగ్రిని భద్రపరచడానికి వినియోగించు కొనేలా సంబంధిత అధికారులు చర్చించాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, జిల్లా సహకార అధికారి నాగవర్ధిని, నాబార్డు ఎజిఎం సునీల్, డిసిసిబి సిఇఓ మనోహర్‌గౌడ్, జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, జిల్లా పశుసంవర్ధకశాఖ జెడి డాక్టర్ ప్రభాకర్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఇల్లు నిర్మించుకునేందుకు...

నిధులు విడుదల చేయిస్తా

-గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్


మహిళలకు కుట్టు మిషన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే పాశిం

గూడూరు, నవంబర్ 5 ప్రభాతవార్త : నిరుపేద టిడిపి కార్యకర్తలు సొంత ఇల్లు నిర్మించుకునేందుకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ అభివృద్ధి సేవా సంస్థ ఆధ్వర్యంలో నిధులు విడుదల చేయిస్తామని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముగ్గురు మహిళలకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ అభివృద్ధి సేవా సంస్థ ఆధ్వర్యంలో సుధా అనే మహిళ కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసుకునేందుకు 3 కుట్టు మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ గూడూరు పట్టణానికి చెందిన సంధ్య అనే మహిళ కుట్టు శిక్షణ కేంద్రం ద్వారా ఉపాధి అవకాశాలు పొందేందుకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ అభివృద్ధి సేవా సంస్థ ద్వారా అవకాశం కలిగిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ అభివృద్ధి సేవా సంస్థ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలో ఇప్పటికీ ఐదు మంది నిరుపేదల ఇండ్లు నిర్మాణానికి ఒక్కొక్క ఇంటికి ఐదు లక్షల రూపాయిలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నారని తొలి విడుతగా రెండు లక్షల రూపాయిలు విడుదల చేస్తున్నారని తెలిపారు. అందువల్ల పేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ అభివృద్ధి సేవా సంస్థ రాష్ట్ర కోఆర్డినేటర్ శిల్పా ప్రియాంక పెంచలకోన నరసింహ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ తానంకి నానాజీ, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాత కక్షలతో స్నేహితునిపై కత్తిదాడి!

-కత్తి పోట్లతో పోలీసు స్లేషన్‌కు పరుగులు

చికిత్స పొందుతున్న సతీష్, ముని

శ్రీకాళహస్తి నవంబర్ 5 ప్రభాతవార్త : శ్రీకాళహస్తిలోని ముత్యాలమ్మగుడి జెట్టి పాళెంలో నివాసముంటున్న సతీష్ ఇంటికి ఆతని స్నేహితుడు ముని అనే మణి మంగళవారం వేకువ జామున కత్తితో దాడి చేసి గాయపరచినట్లు వన్‌టౌన్ సిఐ డి.గోపి వివరించారు. ఆయన అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.శ్రీకాళహస్తికి చెందిన సతీష్,ఆటో డ్రైవర్ ముని అనే మణి స్నేహితులు.వీరి మధ్య ఏ కారణం చేతనో గొడవలు జరుగుతున్నట్లు సమాచారం అని సిఐ వివరించారు.ఆటో డ్రైవర్ సతీష్ గతంలో వినాయక చవితి సందర్భంగా కకూడా ఇరువురు గొడవలు పడినట్లు తమ ప్రాథమిక విచారణలో తేలిందన్నారు. మణి ఆటో నడుపుకుంటూ జీవనం గడుపుతున్నట్లు సమాచారం అందింది. అంతేకాక సోమవారం రాత్రి కూడా ఇరువురు ఘర్షణ పడినట్లు సమాచారం.ఈ సందర్భంగా మణి సతీష్‌ను 'నీ అంతు చూస్తానని హెచ్చరించినట్లు' సమాచారం.మంగళవారం వేకువ జాము 4గంటల సమయంలో మణి సతీష్ ఇంటికి వెళ్ళి ఇంట్లో ఉన్న సతీష్‌పై కత్తితో దాడి చేసి పొడిచినట్లు సమాచారం. అడ్డు వచ్చిన భార్య కీర్తన,మామపై పైశాచికంగా దాడి చేసినట్లు వివరించారు. గాయపడ్డ సతీష్‌ను శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించగా పరిస్థితి ఆందోళన కరంగా ఉండటంతో తిరుపతి రుయాకు తరలించిన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ గోపి వివరించారు. నిందితుడు మణి పరారీలో ఉన్నట్లు వివరించారు. పట్టణంలోని జెటిపాళెంలో నివాసముంటున్న సతీష్‌పై ఆటో డ్రైవర్ మణి కత్తితో దాడి చేసి గాయపర్చారు. అయితే కత్తిపోట్లతోనే శరీరంలోంచి రక్తం కారుతుంటే పోలీసు స్టేషన్ వద్దకు పరుగులు తీయటం రోడ్డు మీదంతా రక్తం మరకలతో పట్టణ ప్రజలు భయభ్రాంతులయ్యారు. దాంతో సిఐ శాంతి భద్రతల దృష్ట్యా రాత్రి 10గంటలైతే కట్టడి చేస్తున్నారు. అయితే గంజాయి,మద్యం మత్తులో తూలుతున్న యువకులతో సమస్యలు చొటు చేసుకుంటున్నాయి.

ప్రమాదకర ఆటవస్తువుల అనుమతులు రద్దు

- శిల్పారామం సిఈఓ స్వామి నాయుడు

తిరుచానూరు, నవంబర్ 5, ప్రభాతవార్త : రుపతి శిల్పారామంలో ప్రమాదకర ఆటవస్తువులను తక్షణమే రద్దు చేస్తున్నట్లు ఆ సంస్థ ఆంధ్రప్రదేశ్ సిఈఓ స్వామి నాయుడు ప్రకటించారు. ఆదివారం జరిగిన దుర్ఘటనపై మంగళవారం తిరుపతి శిల్పారామం నందు తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే జాయింట్ వీల్, క్రాస్ వీల్ వంటి ఆట వస్తువుల అనుమతులు రద్దు చేయాలని, వెంటనే వాటిని తొలగించాలని ఏఓ ఖాధర్ వలిని ఆదేశించారు. ఇకనై ఎటువంటి ప్రమాదంలేని క్రీడా వస్తువులకు మాత్రమే అనుమతించాలని అన్నారు. పచ్చదనంతో పర్యావరణ మరింత సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతి వారం యధాతదంగా సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. శిల్పారామం అభివృద్ధి కోసం చర్యలు చేట్టాలని, మౌలిక సదుపాయాల అభివృద్ధికి కావాల్సిన అనుమతులు కోసం వెంటనే నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

జాబ్‌మేళా ద్వారా 79 మందికి ఉపాధి

చిత్తూరు, నవంబర్ 5 ప్రభాతవార్త: జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం, సీడప్(సిఇఇడిఎపి), జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా నిర్వహించిన జాబ్ బేళాలో 79 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లభించాయి. మంగళవారం జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం ఆవరణలో ఐదు బహుళ జాతీయ కంపెనీల ప్రతినిధులు హాజరై అభ్యర్థులను ఎంపిక చేశారు. ఈ జాబ్ మేళా కార్యక్రమానికి 149 మంది అభ్యర్థులు హాజరు కాగా అందులో వివిధ కంపెనీల ప్రతినిధులు 79 మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఎం.గుణశేఖర్‌రెడ్డి, జిల్లా ఉపాధి కల్పనా అధికారి జి.పద్మజ, సీడప్ రీజినల్ ప్లేస్‌మెంట్ అధికారి యుగంధర్‌బాబు, ఐటిఐ ప్లేస్‌మెంట్ అధికారి మురళీకృష్ణ, ఎపిఎస్ఎస్‌డిసి జిల్లా ప్లేస్‌మెంట్ అధికారి చైతన్య, జిల్లా ప్లేస్‌మెంట్ అధికారి లోకేష్, ఎపిఎస్ఎస్‌డిసి ఎన్‌టిఓ పవన్‌కుమార్, ఎపిఎస్ఎస్‌డిసి హెచ్ఆర్, ఎంఐఎస్ వేణు, స్కిల్ హబ్ కో-ఆర్డినేటర్ రూపేష్, సిసింద్రి తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగింపు

చిత్తూరు, నవంబర్ 5 ప్రభాతవార్త: చిత్తూరు-వేలూరు రహదారిలో గిరంపేట నుండి కలెక్టరేట్ వరకు రోడ్డుపై అనధికారికంగా అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను మంగళవారం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తొలగించారు. కలెక్టరేట్ రహదారిలో రోజురోజుకు ఆక్రమణలు పెరిగిపోతుండటంతో ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతుండటంతో మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్ ఆక్రమణల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని అసిస్టెంట్ సిటీ ప్లానర్ నాగేంద్రను ఆదేశించారు. ఈ మేరకు అసిస్టెంట్ సిటీ ప్లానర్ నాగేంద్ర ఆధ్వర్యంలో మంగళవారం టౌన్ ప్లానింగ్ సిబ్బంది చిత్తూరు-వేలూరు రహదారిలో గిరింపేట నుండి నూతన కలెక్టరేట్ వరకు రహదారికి అడ్డంగా వుండి అనధికారికంగా అక్రమంగా నిర్మించిన కట్టడాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి శుభప్రద, వార్డు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల మీట్

పాలసముద్రం, నవంబర్ 5 ప్రభాతవార్త: మండల సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువచ్చి చర్చించి పరిష్కరించడానికి బుధవారం ఉదయం 11 గంటలకు ఎంపిడిఓ కార్యాలయంలోని సమావేశభవనంలో మ ండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిపి శ్యామల శివప్రకాష్‌రాజు, ఎంపిడిఓ సురేష్‌రెడ్డిలు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండల అధికారులు, ఎంపిటిసీలు, సర్పంచ్‌లు తప్పక హాజరు కావాలని వారు కోరారు.

ఘనంగా నాగులచవితి వేడుకలు

పాలసముద్రం, నవంబర్ 5 ప్రభాతవార్త: పాలసముద్రం మండలంలో నాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. కార్తీక శుద్ధ చతుర్థి రోజు నాగుల చవితి రావడంతో మహిళలు భక్తిశ్రద్ధలతో పాము పుట్టల వద్దకు వెళ్ళి పాలను పాములకు పోసి మొక్కులు తీర్చుకుంటున్నారు. ఈ పండుగ పురస్కరించుకుని కొంత మంది మహిళలు తమ పిల్లలకు చెవులు కుట్టించుకోవడం చేస్తున్నారు. ప్రకృతి మానవ మనుగడకు జీవనాధారం కావడంతో చెట్టు, పుట్ట, రాయి, నదులు, పశుపక్షాదులతో సహా సమస్త ప్రాణకోటిని దైవస్వరూపంగా భావించి పూజిస్తారు.

పక్కాగా వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన

పాలసముద్రం, నవంబర్ 5 ప్రభాతవార్త: క్షేత్ర స్థాయిలో అంటువ్యాధుల పట్ల ప్రజలకు పక్కాగా అవగాహన కల్పించి ఆరోగ్య సమాజ ఆవిష్కరణకు నడుంబిగించాలని పాలసముద్రం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ మోహన్‌కృష్ణ ఎఎన్ఎంలకు పిలుపునిచ్చారు. పిహెచ్‌సి ఆవరణలో మంగళవారం ఆశా వర్కర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఆశా వర్కర్ ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, దోమలు వృద్ధి చెందడంతో ప్రజలు వ్యాధుల బారిన పడే అవకాశం వుండటంబాతో క్షేత్ర స్థాయిలో దోమల కట్టడికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో సిహెచ్ఓ జ్ఞానశేఖర్, సూపర్‌వైజర్ మురళీ, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఎఎల్‌హెచ్‌సిలు తదితరులు పాల్గొన్నారు.

గుంతలకు టిడిపి కార్యకర్త మృతి!

యాదమరి, నవంబర్ 5 ప్రభాతవార్త: మండల పరిధిలోని చిత్తూరు- గుడియాత్తం రహదారి జోడిచింతల సబ్‌స్టేషన్ సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పెరుమాళ్ళపెంట గ్రామంకు చెందిన మునిరత్నం (53) మృతి చెందాడు. తిరుమల-తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బిఆర్ నాయుడు మంగళవారం పూతలపట్టు మండలానికి వస్తుండటంతో ఆయనకు స్వాగతం చెప్పడానికి ద్విచక్రవాహనంలో వెళ్ళిన మునిరత్నం తిరిగి అదే వాహనంలో వస్తూ జోడిచింతల సమీపంలో రోడ్డు గుంతల మయంగా వుండటంతో అదుపు తప్పి పడ్డాడు. ఈ ప్రమాదంలో మునిరత్నం తలకు తీవ్రంగా గాయాలు అయ్యాయి. గాయపడిన మునిరత్నంను చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మునిరత్నం మృతి చెందాడు. ఈ మేరకు యాదమరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తొలి టిడిపి శాశ్వత సభ్యత్వం పొందిన గిరిబాబు

పలమనేరు,నవంబర్ 5 ప్రభాతవార్త: పలమనేరు పట్టణ ప్రధాన కార్యదర్శి గిరిబాబు మంగళవారం తొలి టిడిపి శాశ్వత సభ్యత్వం పొందారు. నియోజకవర్గంలో శరవేగంగా టిడిపి సభ్యత నమోదు కార్యక్రమాని టిడిపి నాయకులు చేపడుతున్నారు. ఈ క్రమంలో నియోజకవర్గంలో తొలి టిడిపి శాశ్వత సభ్యత్వాన్ని పట్టణ ప్రధాన కార్యదర్శి పొందారు. ఈ మేరకు స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అమరనాథరెడ్డి చేతులమీదుగా ఆయన టిడిపి శాశ్వత సభ్యత్వని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుట్టి,సుబ్రమణ్యం గౌడ్,ఖాజాపీర్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం విక్రేతల అరెస్టు

పలమనేరు,నవంబర్ 5 ప్రభాతవార్త: పలమనేరు నియోజవర్గంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న నలుగురిని స్థానిక ఎక్సైజ్ సిఐ భాగ్యలక్ష్మి అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గంగవరం మండలానికి చెందిన కే.సుబ్రమణ్యం, గంగవరం మండలం కేఎం పెంట గ్రామనికి చెందిన డి.సుబ్రమణ్యం, గంగవరం మండలం కీలపట్ల క్రాస్ వద్ద ప్రభావతమ్మ, బైరెడ్డిపల్లె మండలానికి చెందిన మంజునాథలు అక్రమంగా మ్యదం విక్రయిస్తున్న క్రమంలో వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద 104 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఎస్ఐ సుబ్రమణ్యం,హెచ్‌సి దేవప్రసాద్,ఇసి రాజేష్,ఢిల్లీ బాబు,దశరద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ నేతల ధర్నా

కుప్పం, నవంబర్ 5 ప్రభాతవార్త : రాష్ట్రంలో విద్యుత్ చార్జీల పెంపును తాము వ్యతిరేకిస్తున్నామని కుప్పంలో కాంగ్రెస్ నేతలు విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల గోపి మాట్లాడుతూ ఎన్డీయే కూటమి విద్యుత్ చార్జీలను పెంచాలని చూడడం దారుణమన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్లకు 2680కోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం విద్యుత్ చార్జీల పేరిట ఆరువేల కోట్ల భారం ప్రజలపై మోపడం సబబుకాదని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు మునసా ్వమి, నిజా ం, నాగరాజు, సుందరమూర్తి, వెంకటేష్, సుబ్బు, రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.

రత్నప్ప మృతి...జడ్పీచైర్మన్ నివాళులు

కుప్పంరూరల్, నవంబర్ 5 ప్రభాతవార్త : మండలంలోని వసనాడు గ్రామానికి చెందిన వైకాపా సీనియర్ నేత రత్నప్ప మృతి చెందారు. ఈసందర్భంగా జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు వసనాడు గ్రామం చేరుకుని రత్నప్ప మృతదేహానికి ఘన నివాళులు అర్పించారు. జడ్పీటిసి ఎడిఎస్ శరవణ, ఎంపిపి అశ్విని, మండల కన్వీనర్ హెచ్ఎం మురుగేష్, మాజీ సర్పంచ్ ఈశ్వర్, వైస్ఎంపిపి షౌకత్ అలీ, నేతలు వెంకటేష్, ఆర్ముగం, ఇలంగోవన్‌పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో భాగస్వాములు కావాలి : మాజీ ఎమ్మెల్సీ

శాంతిపురం, నవంబర్ 5 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో అ ందరూ భాగస్వాములు కావాలనిమాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం కర్లగట్ట గ్రామంలో జరిగిన ఆయన మాట్లాడారు. సభ్యత్వ నమోదులో శాంతిపురం మండలం ఆదర్శంగా నిలవాలని సూచించారు. కార్యకర్తలకుతాను ఉ ంటానని భరోసా ఇచ్చారు. సమా వేశంలో నేతలు జనార్ధనరెడ్డి, విజయ్‌కుమార్, భాస్కర్, ఆనందరెడ్డి, సుబ్బు, లక్ష్మణ్‌రెడ్డి పాల్గొన్నారు.

సమాచార హక్కుచట్టంపై రైతులకు అవగాహన

శాంతిపురం, నవంబర్ 5 ప్రభాతవార్త : రాష్ట్ర సమాచార కమీషనర్ ఆదేశాల మేరకు రైతులకు సమాచార హక్కు చట్టంపై వ్యవసాయాధికారి ఎఒ అప్పోజి అవగాహన సదస్సు నిర్వహించారు. మండలంలోని ఎంకెపురం రైతు సేవా కేంద్రంలో ఈ కార్యక్రమం జరిగింది. సమాచార హక్కు చట్టం గురించి వివరిస్తూ ఏ అధికారి నుంచి అయినా ప్రభుత్వ శాఖల సమాచారంను తెలుసుకునే అవకాశం ఉందన్నారు. రైతులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినులకు కరాటే దుస్తులు వితరణ

గుడుపల్లె, నవంబర్ 5 ప్రభాతవార్త : కుప్పం లయన్స్ క్లబ్ అధ్వర్యంలో స్థానిక కస్తూరిబా గురుకులంలో చదివే విద్యార్థినులకు కరాటే దుస్తులను ఉచితంగా అందించారు. కరాటే పోటీల్లో ప్రతిభ చాటిన పాతిక మంది విద్యార్థినులకు పాతికవేలు విలువ చేసే దుస్తులను అందించారు. కుప్పం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థినులు ఆత్మరక్షణ కోసం కరాటే, కుంగ్‌ఫూ లాంటి విద్యలు నేర్చుకోవడం హర్షణీయమన్నారులయన్స్‌క్లబ్ సలహాదారు డా॥ మహేష్, దాత మధు సూధన్, ప్రిన్సిపాల్ మాధవి, లయన్స్ క్లబ్ డైరెక్టర్లు సెల్వం, లెనిన్, పిఇటి స్వాతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

సభ్యత్వాన్ని తీసుకొని ఉత్తమ సమాజాన్ని స్థాపిద్దాం : గువ్వల

చౌడేపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త : తేదేపా సభ్యత్వాన్ని తీసుకొని ఉత్తమ సమాజ స్థాపనలో భాగస్వాములు కావాలని ఆపార్టీ మండలాధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి అన్నారు. స్థానికంగా ఆయన తేదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. పేద, బలహీన వర్గాల పార్టీగా తేదేపా చరిత్రకెక్కిందన్నారు. మండలంలో 10వేల సభ్యత్వాలు నమోదు చేపట్టాలని కేడర్‌కు సూచించారు. శ్రీధర్‌రాజు, వేలూరు సుబ్రమణ్యం, బోయకొండ సుబ్బు, రెడ్డెప్ప, వెంకట్రమణ, చంగల్‌రాయుడు, మండలంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

చౌడేపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త : ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఈనెల 6న నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. స్థానిక ప్రభుత్వ వైద్య కేంద్రంలో ఆర్ఎల్ జాలప్ప, దేవరాజ అరసు వైద్యకీయ మహా విద్యాలయం కోలారు వారి ఆధ్వర్యంలో జరగుతుందన్నారు. కంటి సమస్యలున్న వారు శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు, శస్త్రచికిత్సలు ఉచితంగా చేయించుకోవాలని కోరారు.

నిత్యాన్నదాన పథకానికి 1.50 లక్షలు విరాళం

కాణిపాకం, నవంబర్ 5 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానంలో అమలవుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన సంతోష్‌కుమార్, సుమ దంపతులు శాశ్వత నిత్యాన్నదాన పథకంకు 1,50,116 రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ విరాళ మొ త్తాన్ని దాత కుటుంబసభ్యులతో కలసి ఆలయ సూపరెండెంట్ కోదండపాణి,టెంపుల్ ఇన్స్‌పెక్టర్ రవిలకు అందజేశారు. దాతలకు ఆలయ సం ప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు.

వరసిద్ధుని సన్నిధిలో సినీ హీరో సాయిధరమ్ తేజ

కాణిపాకం, నవంబర్ 5 ప్రభాతవార్త: ప్రముఖ సినీ హీరో సాయి ధరమ్‌తేజ మంగళవారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ సూపరెండెంట్ వాసు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఆయన వెంట టెంపుల్ ఇన్స్‌పెక్టర్ రవి పాల్గొన్నారు.

గణనాధుని సన్నిధిలో హిందూపురం ఎంపీ

కాణిపాకం, నవంబర్ 5 ప్రభాతవార్త: హిందూపురం ఎంపీ బికె.పార్థసారధి మంగళవారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఆయన వెంట ఆలయ సూపరెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ రవిపాల్గొన్నారు.

ఆధునిక సాగు పద్ధతులతోనే అధిక దిగుబడి

తవణంపల్లె, నవంబర్ 5 ప్రభాతవార్త: వ్యవసాయ సాగులో రైతులు ఆధునిక పద్ధతులు అవలంభించడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చునని జిల్ల వ్యవసాయశాక జెడీఏ మురళీకృష్ణ అన్నారు. మంగళవారం మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో దిగువ మాఘం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జెడీఏ మురళీకృష్ణ మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ఈకార్యక్రమంలో ఏడీఓ ఉమ, మండల ఏఓ జి.ప్రవీణ్, ప్రకృతి వ్యవసాయ విభాగ దివిజన్ ఎన్‌పీఎం సుధాకర్‌నాయుడు, ఏపీ సీఎన్ఎప్ మండల యూనిట్ ఇన్‌చార్జి పి.సరిత, సీఆర్‌పీలు, ఐసీఆర్‌పీలు రైతులు పాల్గొన్నారు.

ఆబ్కారి స్టేషన్‌ను తనిఖీ చేసిన డిప్యూటీ కమీషనర్

పలమనేరు,నవంబర్ 5 ప్రభాతవార్త: పలమనేరు పట్టణంలోని ఆబ్కారి స్టేషన్‌ను ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ టి.విజయశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంగళవారం స్టేషన్‌ను తనిఖీ చేసిన ఆయన రికార్డులను పరిశీలించారు. ఈ మేరకు బెల్టు షాపుల నియంత్రణ తప్పని సరని పరివేక్షణతో బెల్లు షాపుల నియంత్రణ చేపట్టాలని సిబ్బందికి సూచించారు. అనంతరం స్థానికంగా ఉన్న బార్ అండ్ రెస్టారెంట్లను, చెక్‌పోస్టులను ఆయన తనిఖీ చేశారు. సిఐ భాగ్యలక్ష్మి,ఎప్ఐ సుబ్రమణ్యం పాల్గొన్నారు.

గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

వరిసాగులో పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడులు : ఏడీ

డక్కిలి, నవంబరు5 ప్రభాతవార్త : వరి పంట సాగులో నారు దశ నుంచే పంట చేతికొచ్చే వరకు రైతులు వ్యవసాయశాఖ సూచించిన పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని వెంకటగిరి వ్యవసాయశాఖ ఏడీ నాగార్జునసాగర్ తెలియజేశారు. మంగళవారం పొలం పిలుస్తోంది కార్యమ్రంలో భాగంగా మోపూరు గ్రామంలో రైతులకు వరి పంట సాగుపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ రైతులు వరిసాగు చేసేమందు పచ్చిరొట్ట విత్తనాలు సాగు చేస్తే భూమి సారవంతంగా మారి సాగు ఖర్చులు తగ్గించుకోవచ్చునని చెప్పారు. నవంబరు 10వతేదిలో నార్లు పోసుకుని 22 రోజుల్లోగా వరినాట్లు వేసుకోవాలన్నారు. నారుమడులు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఇక వరి సాగులో తెగుళ్లు ఉంటేనే మందులు పిచికారి చేయాలన్నారు. వ్యవసాయశాఖ సిఫార్సు చేసిన మందులు వినియోగించాలని కోరారు. వరి నారు వేసుకున్న 25 రోజులు తరువాత సుమూరు వారం రోజులు పాటు ఆరు తడులు నీరు పెట్టుకోవాలనని ఇందువల్ల వరి వేర్లుకు గాలి తగిలి పిలకలు అధికంగా వస్తాయని తెలిపారు. అంతేగాక ఫాస్పేట్, యూరియా, పోటాష్ తగిన మోతాదులో వేయాలని వివరించారు. వరి చిరు పొట్ట దశ నుంచి తగిన మోతాదులో నీరు ఎప్పుడు నిల్వ ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో వెంకటగిరి పశుసంవర్ధక శాఖ ఏడీ స్వామి, డక్కిలి వ్యవసాయశాఖ అధికారి విజయభారతి,పెట్లూరు నిమ్మ, చీనీ పరిశోధనాస్థానం శాస్త్రవేత్త ప్రతాప్,డక్కిలి మండల టీడీపీ ఉపాధ్యక్షుడు పులి జనార్ధన్‌రెడ్డి,రైతులు పాల్గొన్నారు.

కొత్తపాలెంలో రీసర్వేపై గ్రామసభ

కోట, నవంబర్ 5 ప్రభాతవార్త : కోట మండలం నెల్లూరుపల్లి కొత్తపాలెం గ్రామంలో రీసర్వేపై మంగళవారం తహశీల్దార్ జయజయరావు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. గతంలో నిర్వహించిన భూసర్వేలో ఏమయినా పొరపాట్లు ఉంటే ఈ గ్రామసభల్లో రైతులు తమ అభ్యంతరాలు తెలియ జేయవచ్చని సూచించారు. ఆ మేరకు 8 మంది రైతులు తమ భూములపై తహశీల్దార్ జయజయరావుకు అర్జీలు అందజేశారు.

వైభవంగా నాగులచవితి పండుగ

కోట, నవంబర్ 5 ప్రభాతవార్త : నాగుల చవితి పండుగను పురస్కరించుకొని మంగళవారం కోట మండలంలోని అన్ని గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో మహిళలు ఘనంగా జరుపుకున్నారు. విద్యానగర్, చిట్టేడు, గూడలి, చంద్రశేఖరపురం, కేశవరం, మద్దాలి, కోట, వెంకన్నపాలెం, జరుగుమల్లి, కొత్తపాలెం, కొత్తపట్నం, సిద్ధవరం, కర్లపూడి, అల్లంపాడు, వంజివాక తదితర గ్రామాల్లో మహిళా భక్తులు పుట్టల వద్ద పాలు పోసి నాగేంద్రుడికి ప్రత్యేక పూజలు చేశారు.

ఊనుగుంటపాలెంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

కోట, నవంబర్ 5 ప్రభాతవార్త : కోట మండలం గూడలి, ఊనుగుంటపాలెం గ్రామాల్లో మంగళవారం వ్యవసాయాధికారి నిరంజన్‌కుమార్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి నిరంజన్‌కుమార్ మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వచ్చే పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. అదేవిధంగా వరి పంట వేసే సమయంలో విత్తనాలు నాణ్యతగా ఉన్నాయో లేదో పరిశీలిం చాలన్నారు. తెగులు సోకిన వెంటనే సంబంధిత వ్యవసాయాధికారి ద్వారా సూచనలు తీసుకోవాలని కోరారు.

జెమిలి ఎన్నికలకు అందరూ సిద్ధంగా ఉన్నారు

-వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి

వెంకటగిరి, నవంబర్ 5 ప్రభాతవార్త : జెమిలి ఎన్నికలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి కోరారు. వెంకటగిరిలోని ఆయన నివాస గృహంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. 2027 సంవత్సరంలో జెమిలి ఎన్నికలు ఉండవచ్చని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటానని చెప్పారు. సమస్యలు ఉంటే తనకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా కార్యదర్శి హరికృష్ణ, కౌన్సిలర్ కళ్యాణి, పూజారి లక్ష్మి, నాయకులు ప్రసాద్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, రాజారెడ్డి, సదాశివరెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సూళ్లూరుపేటలో నాగులచవితి వేడుకలు

సూళ్లూరుపేట, నవంబర్ 5 ప్రభాతవార్త : సూళ్లూరుపేటలో నాగులచవితి పర్వదినాన్ని వేడుకగా నిర్వహించారు. మంగళవారం మహిళలు పెద్దసంఖ్యలో శ్రీచెంగాళమ్మ ఆలయ ఆవరణలోని నాగుల పుట్ట వద్దకు చేరుకొని పాలు పోసి సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. అలాగే శ్రీనాగేశ్వరస్వామి దేవస్థానం, బాలాంజనేయస్వామి దేవస్థానం, మన్నారు పోలూరులోని నాగులపుట్టలకు మహిళలు చేరుకొని పూజలు చేశారు. చెంగాళమ్మ దేవస్థానంలో అసిస్టెంట్ కమిషనర్ బివి ప్రసన్న లక్ష్మి ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

విద్యార్థులకు నాసా కిట్లు పంపిణీ

గూడూరు, నవంబర్ 5 ప్రభాతవార్త : గూడూరు పట్టణంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నాసా ప్రాజెక్టుకు ఎంపికైన విద్యార్థులకు నాసా కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం ఎన్ శ్రీకాంత్ విచ్చేశారు. ముందుగా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించే ఇటువంటి అత్యుద్భుతమైనటువంటి కార్యక్రమాలను పాఠశాలలో చేపడుతున్నందుకు ముఖ్యంగా ఆయన విద్యార్థులను, మేనేజ్మెంట్‌ను అభినందించారు. అనంతరం పాఠశాల ఏజిఎం శ్రీకాంత్ మాట్లాడుతూ గూడూరు బ్రాంచ్ నుంచి విద్యార్థులు నాసా ప్రాజెక్టుకు అత్యధిక సంఖ్యలో విద్యార్థులు ఎంపిక కావడం హర్షనీయం అన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ కోటా శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులలో నిగూఢమైనటు వంటి మేధాశక్తిని సాంకేతిక నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నందుకు చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, పాఠశాలల ఏజీఎం ఎన్. శ్రీకాంత్ చేతుల మీదుగా విద్యార్థులకు నాసా కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ నాసా కిట్లలో విద్యార్థికి నాసా బ్యాడ్జి టి షర్టు, డైరీ, పెన్, మెటీరియల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రహీమ్, నానాజీ, సురేంద్రబాబు, పాఠశాల డీన్‌లు శ్రీహరి బాబు, హరి, బ్రహ్మ యాదవ్, ప్రైమరీ కోఆర్డినేటర్ అప్పర్, ప్రైమరీ ఇన్చార్జి చందన, ప్రీ ప్రైమరీ ఇంచార్జి కిరణ్మయి, తదితరులు పాల్గొన్నారు.

పేద వికలాంగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ

గూడూరు, నవంబర్ 5 ప్రభాతవార్త : గూడూరు పట్టణంలోని స్థానిక త్యాగరాజావీధిలోని శ్రీ కళ్యాణ వీరభద్ర స్వామి దేవస్థానంలో రెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఇన్నర్ వీల్, ఆంధ్ర మహిళా మండలి వారి సహకారంతో 37 మంది పేద వికలాంగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి దాతలుగా స్వర్ణలత, పరమేశ్వరమ్మ వ్యవహరించి 500 అందజేశారు. ఈ కార్యక్రమానికి డా. రోహిణమ్మ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఇంకా ఆంధ్ర మహిళా మండలి కార్యదర్శి విష్ణువందన, ఇన్నర్ వీల్ క్లబ్ కార్యదర్శి అనితా, సభ్యులు స్నేహలతరెడ్డి, రెడ్ సంస్థ సభ్యులు జానా సుధీర్, కోడిపర్తి శ్రీధర్, పల్లం వెంకటేశ్వర్లు, మెదురు శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్

శ్రీకాళహస్తి విద్యార్థి రాజ్యపురస్కార్ అవార్డుకు ఎంపిక

శ్రీకాళహస్తి, నవంబర్ 5 ప్రభాతవార్త : ఈనెల 7వ తేదీన విజయవాడలోని రాజ్‌భవన్‌లో జరిగే భారత్‌స్కౌట్స్ అండ్ గైడ్స్ 75వ అవతరణ దినోత్సవంలో రాష్ట్ర గవర్నరల్ అబ్దుల్‌నజీర్ చేతులమీదుగా శ్రీకాళహస్తి పట్టణంలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న సాలాపక్షి శ్రీనివాసులు రాజ్యపురస్కార్ సర్టిఫికెట్ అందుకోనున్నాడు. రాజ్‌భవన్‌లో ఈనెల 7న జరిగే కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాలకు చెందిన 10మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు రాష్ట్ర గవర్నర్ రాజ్యపురస్కార్ సర్టిఫికెట్లు అందజేయనున్నారు. ఈసందర్భంగా స్కౌట్ మాస్టర్ విద్యార్థి శ్రీనివాసులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చిన మాస్టర్ షేక్ అజారుద్దీన్‌ను జిల్లా కమిషనర్లు టి.రమేష్‌బాబు, ఎంఎం.రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి ఎం.జయరాం, రాష్ట్ర సహాయ కార్యనిర్వాహక కమిషనర్ కోటేశ్వరరావు, సహాయ కమిషనర్ చింతలపూడి పార్వతీ, స్కౌట్ మాస్టర్ యోగానంద, హెచ్ఎం జ్ఞానప్పలు అభినందించారు.

నాగరాజు హత్య కేసులో నిందితుడు అరెస్టు

తొట్టంబేడు, నవంబర్ 5 ప్రభాతవార్త :

మండలంలోని రాజీన్‌నగర్‌లో నివాసం ఉంటున్న నాగరాజు ఈనెల 2వ తేదీన హత్యకు గురైన విషయం విదితమే. ఈనేపథ్యంలో కేసు నమోదు చేసిన సిఐ తిమ్మయ్య, ఎస్ఐ ఈశ్వరయ్యలు హత్యచేసిన నిందితుడిని అరెస్టుచేసి కోర్టుకు హాజరుపరచినట్లు తెలిపారు. ఈసందర్భంగా సిఐ తిమ్మయ్య మాట్లాడుతూ పట్టణంలోని బిపి అగ్రహారంలో నివాసం ఉంటున్న నాగరాజు మృతిపై పలుకోణాల్లో దర్యాప్తు చేశారు. నిందితుడు రాజేష్ విఆర్ఓ వద్దకు వెళ్ళి నేరం చేసింది తానేనని ఒప్పుకున్నాడని చెప్పడంతో విఆర్ఓ నిందితున్ని సిఐ తిమ్మయ్య వద్ద హాజరుపరచడంతో నేరం చేశానని చెప్పడంతో రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించామని తెలిపారు.

రోడ్డు దాటుతూ యాచకుడి మృతి

తొట్టంబేడు, నవంబర్ 5 ప్రభాతవార్త : మండలంలోని లింగమనాయుడుపల్లి సమీపంలో రోడ్డు దాటుతున్న గుర్తు తెలియని వ్యక్తిని గుర్తు తెలియని వాహనం డీకొనడంతో తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. ఎస్ఐ ఈశ్వరయ్య కథనం మేరకు రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం డీకొని మృతిచెందాడని విఆర్ఓ వచ్చి పరిశీలించిన తర్వాత కేసు నమోదు చేశామని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించామన్నారు.

భూములు సమగ్ర సర్వేకే రీసర్వే గ్రామసభలు

తొట్టంబేడు, నవంబర్ 5 ప్రభాతవార్త : భూ సమస్యల పరిష్కారానికే గ్రామసభలను నిర్వహిస్తున్నామని వీటిని గ్రామరెవెన్యూలో ఉన్న ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని డిప్యుటీ తహశీల్దార్ జగన్‌మోహన్, డిఐ రాఘవయ్య, సర్వేయర్ కె.హరనాథ్‌లు పిలుపునిచ్చారు. గ్రామసభల్లో భాగంగా రీ సర్వేలో ప్రజల నుంచి పలు వినతులు వచ్చాయి. వాటిని వెంటనే పరిష్కరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తహశీల్దార్ తెలిపారు. మంగళవారం బోనుపల్లి గ్రామంలో రీ సర్వేపై సమావేశాన్ని నిర్వహించి భూ యాజమాన్య హక్కులు అన్నదాతలకు వారి భూములు ఎక్కడ వరకు ఉన్నాయో సమగ్రంగా తెలుసుకోవడానికే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వచ్చిన వినతులు సకాలంలో పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో విఆర్ఓ రాఘవులు,గ్రామ సర్వేయర్లు, మరియు విజయ్‌లోకేష్, సుకన్య, అంజలి సత్యనారాయణ, కమ్యూనిటీ సర్వేయర్‌లు సత్యనారాయణ, మాజీ సర్పంచ్ రామానాయుడు మరియు రైతులు హాజరయ్యారు.

ప్రేమించమని యువతి ఇంటికి వెళ్లి...

వేధించిన ఘటనపై కేసు నమోదు

తిరుపతి కార్పొరేషన్, నవంబర్ 5 ప్రభాతవార్త : ఓ యువతిని ప్రేమించమని ఇంటికి వెళ్లి వేధించిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్వీ యూనివర్శిటీ క్యాంపస్ ఎస్ఐ తెలిపారు. వివరాలిలా.. ప్రసాద్ అనే నిందితుడు కొరమీనుగుంటలో ఉంటూ తిరుపతిలో టాక్సీ నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. యువతి రంగంపేట దగ్గర ఉన్న ఒక కళాశాలలో ఇంజనీరింగ్ చదువుతున్నది. గతంలో యువతిని వెంబడించి ప్రేమించమని వేధించాడు. అయితే యువతి నిరాకరించింది. ఈ క్రమంలో ప్రసాద్ తన మిత్రుల బృందంతో నేరుగా యువతి ఇంటికే వెళ్లి మాట్లాడడానికి ప్రయత్నిస్తే అమ్మాయి తల్లి, బంధువులు నిలువరించారు. యువతి యొక్క తల్లి, బంధువులతో వాగ్వాదానికి దిగి, వారిని బెదిరించారు. అంతే తప్ప ఎలాంటి గొడవలు జరగలేదు. ఈ ఘటనపై సోషిల్ మీడియాలో న్యూస్ చానెల్స్‌లో తప్పుడు వార్తలు వస్తున్నాయి. ఇందులో ఎలాంటి నిజం లేదు వాస్తవాలను వక్రీకరిస్తూ వార్తలను ప్రచారం చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు సూచించారు. దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు. బాధితురాలు తన వివరాలను తెలుపడానికి నిరాకరిస్తుంది. ఆమె అనుమతి లేకుండా ఎవరైనా సోషియల్ మీడియాలో వార్తలు ప్రచారం చేస్తే చట్టప్రకారం ఆమె ఫిర్యాదుపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

పాఠశాలలో సర్వే చేసి ప్రహరీ నిర్మాణం

విజయపురం, నవంబరు 5 ప్రభాతవార్త:

మండలంలోని పాతార్కాడు ప్రాథమిక పాఠశాలలో సర్వే చేసి ప్రహరీ నిర్మించాలని వైసీపీ నాయకుడు దేగా సతీష్ యాదవ్ మంగళవారం ఎంపీడీవో రమణప్రకాష్‌కు వినతిపత్రం అందించారు. పాఠశాలకు సంబంధించిన స్థలం దునిర్వయోగం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయమై ఎంపీడీవో పరిశీలిస్తామన్నారు.

ఆకట్టుకున్న కూచిపూడి నృత్యప్రదర్శనలు

శ్రీకాళహస్తి, నవంబర్ 5 ప్రభాతవార్త : కార్తీకమాసం సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక నృత్యప్రదర్శనలో శ్రీకాళహస్తికి చెందిన జి.హవ్యశ్రీ బృందం చేపట్టిన కూచిపూడి నృత్యప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. కాగా తిరుపతి లోని పుష్ప నృత్యాలయం నిర్వహించిన శివార్చన నృత్యప్రదర్శన నిర్వహించారు. కాగా కళాకారులకు దేవస్థానం తరపున తీర్థప్రసాదాలు అందించి సత్కరించారు.

భక్తిశ్రద్ధలతో నాగులచవితి

తిరుపతి,నవంబర్ 5ప్రభాతవార్త: కార్తీక మాసం మంగ ళవారం చవితి రావడంతో నాగులచవితిని తిరుపతి ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. శివాలయాల్లోని నాగులపుట్టవద్ద మహిళలు పెద్ద సంఖ్యలో చేరుకుని పుట్టకు పూజ చేశారు. గంగమ్మఆలయం, ఆంజనేయ స్వామి ఆలయంలోని నాగదేవతలకు, శివాలయంలోని నాగదేవతలకు భక్తులు అనంతరం పాలు,కోడిగుడ్లు సమర్పించారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో జయలక్ష్మి, అపర్ణ, ధనలక్ష్మి, రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, శివారెడ్డి ,మల్లారపు రవి పాల్గొన్నారు.

నూతన టిటిడిఛైర్మన్ బిఆర్‌నాయుడుకు సన్మానం

తిరుపతి,నవంబర్ 5ప్రభాతవార్త: టిటిడి నూతన ఛైర్మన్‌గా నియమితులైన బిఆర్‌నాయుడు మంగళవారం సాయంత్రం తిరుపతికి చేరుకున్నారు.టిడిపి నాయకు లు పాఠకం వెంకటేశ్, ప్రసాద్, నరేశ్‌చౌదరి, జెకె రాయల్, గిరిబాబు కలసిశుభాకాంక్షలుతెలిపారు.దుశ్శాలువతో సత్కరించారు.

మృతి చెందిన మహిళకు పది లక్షలు సహాయం చేయండి

సిపిఎం నాయకుడు జయచంద్ర

తిరుచానూరు, నవంబర్ 5 ప్రభాతవార్త : శిల్పారామంలో క్రాస్‌వీల్ విరిగి మృతి చెందిన మహిళకు ఆర్థిక సహాయం, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళను ఆదుకోవాలని సిపిఎం నాయకుడు జయచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శిల్పారామం దుర్ఘటన సందర్భంగా సిపిఎం నాయకులు మంగళవారం ఆ ప్రాంతంలో సందర్శించి విచారించారు. అనంతరం పాత్రికేయులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకుడు మాట్లాడుతూ మృతి చెందిన లోకేశ్వరి కుటుంబానికి పది లక్షలు ఆర్థిక సహాయం చేయాలని, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గౌతమికి పూర్తి ఖర్చులను ప్రభుత్వమే బరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శిల్పారామం గతంలో పల్లె వాతావరణం ప్రతిబంబించేలా ఆహ్లాదకరమైన వాతావరణం, సాంస్కృతిక, సాంప్రదాయ కార్యక్రమాలతో చక్కటి వాతావరణం కలిగి ఉంటాదని అన్నారు. అయితే ప్రస్తుతం అధికారులు పూర్తిగా వ్యాపార సామ్రాజ్యంగా మార్చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వినోద యంత్రాలు ప్రమాదకర పరిస్థితిలో ఉన్నప్పటి వాటిని మరమత్తులు చేయక అధికారులు నిర్లక్ష్యం వహించారని దుయ్యబట్టారు. ఇకనైనా ఇటువంటి ఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. జరిగిన దుర్ఘటనను పూర్తిగా విచారించి బాధితులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

పంట బీమా పై అవగాహన

యర్రావారిపాలెం, నవంబర్ 5 ప్రభాతవార్త :

చేరుకువారిపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మనోహర్ బాబు ఎడిఎ తిరుపతి మాట్లాడుతూ పంటల ఇన్సూరెన్స్ పథకం గురించి వివరించారు. వరికి ఇన్సూరెన్స్ కోసం ప్రిమియం 435 రూపాయిలు చెల్లించాలి చివరి తేది డిసెంబర్ 31, వేరుశెనగకి ప్రిమియం 290 రూపాయిలు చెల్లించాలి చివరి తేది డిసెంబర్ 15. సిఎస్‌సి సెంటర్‌లో ఈ క్రాప్ ఇన్సూరెన్స్ రైతులు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. సాగు విస్తీర్ణం తగ్గినందుకు గల కారణాలు రైతులని అడిగి తెలుసుకుని వాటికి ఏమి చేస్తే రైతులని మేలు జరుగుతుందని వివరించారు. ప్రకృతి వ్యవసాయం నుంచి రబి మనజీవామృతం, బీజా మృతం తయారు చేసే విధానం ప్రకృతి సాగు చేయటంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు, రైతు సేవాకేంద్రం సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

పుత్తూరురూరల్, నవంబరు 5 ప్రభాతవార్త: పుత్తూరు పట్టణం, మండల పరిధిలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో నాగాలమ్మ దేవాలయాల్లో నాగుల చవితి వేడుకలు వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని రైల్వే క్వార్టర్స్ సమీపంలో ఉన్న శ్రీ నాగాలమ్మ దేవాలయంలో ఉదయం ఆలయ ఆవరణలో గణపతి హోమం, నవగ్రహ హోమం, లక్ష్మి పూజ ప్రత్యేక హోమాలు నిర్వహించారు. ఆలయంలోని వినాయక స్వామికి శ్రీ మనసాదేవికి సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి, నాగాలమ్మకు ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు చేశారు. మహిళలు పాల్గొని పుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు.

8న సర్వసభ్య సమావేశం

పుత్తూరురూరల్, నవంబరు 5 ప్రభాతవార్త: పుత్తూరు మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం 8న శుక్రవారం పుత్తూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు. కావున సర్వసభ్య సమావేశానికి నియోజకవర్గ సభ్యులు, కో-ఆప్షన్ మెంబర్లు, సర్పంచ్‌లు, సింగిల్‌విండో అధ్యక్షులు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు తప్పక హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

సచివాలయ సిబ్బందికి బయోమెట్రిక్ తప్పనిసరి : జడ్పీసీఈవో

విజయపురం, నవంబరు 5 ప్రభాతవార్త: సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ తప్పని సరిగా వేయాలని చిత్తూరు జడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన విజయపురం మండల పరిషత్ కార్యాలయాన్ని పర్యవేక్షించి, సచివాలయ, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ సచివాలయాల్లో బయోమెట్రిక్ అటెండన్స్ సరిగా వేయడం లేదని, వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమణప్రకాష్, ఈవోపీఆర్‌డీ రాజేంద్ర, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు భరోసా అందిస్తున్న గోద్రెజ్

తిరుపతి విద్య,నవంబర్ 5 ప్రభాతవార్త: మిరప మొక్కలో కీలకమైన ఆర్థిక భాగమైనందున,మిరప సాగులో పువ్వులు విజయానికి అత్యంత కీలకం.ఈ కీలకమైన వాస్తవాన్ని గుర్తించి,ఈ కీలకమైన మొక్కల నిర్మాణాలను రక్షించే శాస్త్రీయ పరిష్కారాలను రైతులు స్వీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పూత సమయం అంటే రాషిన్‌బాన్ సమయం అని జిఏవిఎల్,క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్-సీఈఓ ఎన్ కా రాజవేలు పేర్కొన్నారు.ఇప్పటికే ఉన్న గ్రాసియా మరియు హనాబీ ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియోతో పాటు, రాషిన్‌బాన్ ను కూడా జోడించడం ద్వారా మిరప పంట మొత్తం వాల్యూ చైన్ లో రక్షణ అందించగలుగుతున్నాము అని తెలిపారు.

శాస్త్రీయ పద్ధతులలో సీమ పందుల పెంపకంపై శిక్షణ

తిరుపతి విద్య, నవంబర్ 5 ప్రభాతవార్త: ఎస్వీ వెటర్నరీ వర్సిటీ నిరంతరం పశువైద్య విద్య సమాచార కేంద్రం ఆధ్వర్యంలో శాస్త్రీయ పద్ధతులలో లాభిసాటిగా సీమ పందుల పెంపకం అనే అంశం పై ఔత్సాహిక రైతులకు, యువతకు మూడు రోజుల పాటు జరిగే శిక్షణ కార్యక్రమం మంగళవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి వర్సిటీ విస్తరణ సంచాలకులు డాక్టర్ శోభామణి,పరిశోధన సంచాలకులు డాక్టర్ సీహెచ్ శ్రీలత ముఖ్యఅతిథులుగా విచ్చేసి శిక్షణ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.సీమ పందుల పంపకంలో మెలకువలపై మూడు రోజుల పాటు జరిగే శిక్షణలో పాల్గొనే రైతులు ప్రతి అంశాన్ని అవగాహన చేసుకోవాలన్నారు.వ్యవస్థాపక నైపుణ్యాభివృద్ధితోనే ఔత్సాహికులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ డాక్టర్ సుజాత,ఏపీ,తెలంగాణారాష్ట్రాలనుంచి సుమారు 33 మంది ఔత్సాహిక రైతులు,యువత హాజరయ్యారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్

తిరుపతి కార్పొరేషన్, నవంబర్ 5 ప్రభాతవార్త : నగరంలో 15వ పైనాన్స్ నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులను కమిషనర్ ఎన్. మౌర్య పరిశీలించారు. మంగళవారం 14వ డివిజన్‌లోని ఎమ్మార్ పల్లి, మజ్జిగ కాలువ, భైరాగిపట్టెడ, కేశవయన గుంట ప్రాంతాల్లో డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణతో కలిసి డ్రైయినేజీ కాలువలను పరిశీలించారు. అలాగే న్యూ బాలాజీ కాలనీ, చింతలచెను, అన్నమయ్య మార్గ్ వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ప్రధాన మురుగు కాలువల్లో ఇప్పటికే మురుగు మట్టి, నీరు, వర్షపు నీరు రోడ్లపైకి రాకుండా సజావుగా వెళ్ళాయని అన్నారు. అదే విధంగా మిగిలిన కాలువల్లో చెత్త తొలగింపు పనులు చేపట్టాలని అన్నారు. అన్ని ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని అన్నారు. 15వ ఆర్థిక నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్‌తో పాటు మున్సిపల్ ఇంజనీర్ తులసీ కుమార్, హెల్త్ ఆఫీసర్‌డాక్టర్‌యువఅన్వేష్,డిఈ మహేష్, ఏసిపి బాలాజీ, శానిటరీ సూపర్‌వైజర్ చెంచయ్య,పాల్గొన్నారు.

వన్యప్రాణులు జనావాసాల్లోకి రాకుండా చర్యలు : కమిషనర్

తిరుపతి కార్పొరేషన్, నవంబర్ 5 ప్రభాతవార్త : వన్యప్రాణులు జనావాసాల్లోకి రాకుండా చర్యలు చేపడతామని నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య తెలిపారు. కరకంబాడి మార్గంలోని బయోట్రిమ్, ఫారెస్ట్ నుండి వ్యప్రాణులు ఉపాధ్యాయ నగర్‌లోనికి వస్తున్నాయని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజలు కమిషనర్‌కు తెలిపారు. మంగళవారం స్టేట్ సిల్వికల్చరిస్ట్ నరేంద్రన్‌తో కలసి కమిషనర్ బయోట్రిమ్, ఉపాధ్యాయ నగర్ ప్రాంతాలలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వన్యప్రాణులు జనావాసాల్లోకి వస్తున్నాయని ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని అన్నారు. ఉపాధ్యాయ నగర్ వైపు ప్రహరీ గోడ నిర్మించాలని పరిశీలన చేస్తున్నామని ఫారెస్ట్ అధికారులు తెలిపారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, అసిస్టెంట్ కంజర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సోమశేఖర్, తదితరులు ఉన్నారు.

కాపునాడు అధ్యక్షుడుగా గరికపాటి

శ్రీకాళహస్తి నవంబర్ 5 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి నియోజకవర్గ కాపునాడు అధ్యక్షుడుగా శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన గరికపాటి చంద్రశేఖర్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారి చేసారు. మంగళవారం ఉత్తర్వులు వెలువడగా పలువురు ఆయన్ను అభినందించారు. ఈమేరకు జాతీయ అధ్యక్షుడు గల్లా సుబ్రమణ్యం నుంచి ఉత్తర్వులు అందాయి.ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ తమకు ఈ పదవి రావటానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసారు. శ్రీకాళహస్తి ఎంఎల్ఏ బొజ్జల సుధీర్‌రెడ్డితో కలసి కాపు భవన్ నిర్మాణానికి సహాయ సహకారం కోరుతామన్నారు. అనంతరం ఆయన మిత్ర బృందం దుశ్శాలువపూలమాలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో గిరిబాబు, వాసు యాదవ్, పుణ్యాండిల్లీకుమార్, జివి.అమర్నాథ్, తేజ, కేశువులు, మునిశంకర్‌తదితరులు పాల్గొన్నారు.

ఆకాశదీపం ఆవిష్కరణ

శ్రీకాళహస్తి,నవంబర్ 5 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీ శ్వరాలయంలో మంగళవారం సాయంత్రం కోట మండపం వద్ద ఆకాశదీపాన్ని ఎఇఒ హేమామాలిని ఆవిష్కరించారు. మంగళవారం ఆలయ పౌరోహితులు అర్థగిరి స్వామి వేద మంత్రాలను పఠిస్తుండగా శాస్త్రోక్తంగా ఎఇఒ పూజలు జరిపి ఆధిరోహింప జేసారు. ఈ కార్యక్రమాల్లో సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్. సురేష్‌రెడ్డి, దామోదరం.సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

చెత్త బయట వేస్తామని చెప్పి!

శ్రీకాళహస్తి,నవంబర్ 5 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి పట్టణంలోని సాయిబాబా గుడి ఎదురుగా నివాసముంటున్న మాధురి (26) ఇంటిలోని చెత్తలను బయట పారేస్తామంటూ బయటకు వెళ్ళి మాయమైంది. ఈమేరకు కుటుంబసభ్యులు లబోదిబో మంటున్నారు. మాధురి తమ బంధువు శ్రీనివాసులు ఇంటిలో ఉంటున్నారు. ఆమె మంగళవారం సాయంత్రం ఇంటిలోని చెత్తలను వీధిలో వేస్తామంటూ బయటకు వెళ్ళి మాయమైనట్లు సమాచారం.ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేసారు. వారు ఊరూవాడ వెతికారు. కాస్త స్థిమితం లేని మాధురి కనబడితే సమాచారం అందించాలని కోరారు.

104 సిబ్బంది డిమాండ్లు పరిష్కరించాలని వినతి

శ్రీకాళహస్తి, నవంబర్ 5 ప్రభాతవార్త : తమ డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏర్పేడు 104 సిబ్బంది ఏర్పేడు వైద్యాధికారిణి డాక్టర్ బి.శివప్రియకు మంగళవారం వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమకు 3నెలలుగా వేతనాలు అందలేదని కుటుంబాలను పోషించుకోవడం చాలా కష్టతరంగా మారుతోందన్నారు. 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా కేవలం రూ.50వేలు ఖర్చుతో నిర్వహించి ప్రజాధనం వృదాకాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో 104 సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమల, బత్తిరెడ్డి, డ్రైవర్ యోగానంద, ఎఎన్‌యం మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరుపతి డివిజన్

పేరుకే మూడు కేంద్రాలు... పని చేస్తోంది ఒక్కటే...!

ఇబ్బందులు పడుతున్న ప్రజానీకం

సత్యవేడు, నవంబరు 5 ప్రభాతవార్త: సత్యవేడు మండలంలో మూడు కేంద్రాల్లో ఆధార్‌కార్డులో దిద్దుబాటుకు అధికారులు అవకాశం కల్పించారు. అయితే వివిధ కారణాలతో రెండు కేంద్రాల్లో ఆధార్ దిద్దుబాటు జరగడం లేదు. సత్యవేడు-3 సచివాలయంలో మాత్రమే ఆధార్‌లో పేర్లు, డేట్ అఫ్ బర్త్, జిల్లా మార్పు వంటివి చేస్తున్నారు. మదనంబేడు, పెద్ద ఈటిపాకం సచివాలయాల్లో వివిధ కారణాలతో ఆధార్ నమోదు కేంద్రాలు పని చేయడం లేదు. ప్రస్తుతం పని చేస్తున్న సత్యవేడు-3 సచివాలయంలో ఎక్కువ మంది దరఖాస్తులతో నిలబడి ఇబ్బందులు పడుతూ దిద్దుబాటు పనులు చేసుకోవాల్సిన దయనీయ పరిస్థితి ఏర్పడింది. తక్షణం మండల పరిషత్ అధికారి చొరవ తీసుకుని పెద్ద ఈటిపాకం, మదనంబేడు ప్రాంతాల్లో కూడా ఆధార్ కేంద్రాలు యుద్ధ ప్రాతిపదికనపని చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మండల వాసులు కోరుతున్నారు.

పార్టీకి నిస్వార్థంగా ఆయన సేవలు : శ్రీపతిబాబు

సత్యవేడు, నవంబరు 5 ప్రభాతవార్త: సత్యవేడు నియోజకవర్గంలో గత ఐదేళ్లుగా ఇసుక, గ్రావెల్, మట్టి దందాలపై పెత్తనం చలాయించిన మాఫియా ఆటలను సాగనీయకుండా కట్టడి చేసినందుకే పారిశ్రామికవేత్త టీడీపీ నాయకుడు గంగా ప్రసాద్‌పై తప్పుడు ఆరోపణలతో బురద జల్లేందుకు ప్రయత్నిస్తున్నారని నియో జకవర్గ టీడీపీ కో-ఆర్డినేటర్ శ్రీపతిబాబు తెలిపారు. ఇటీవల వైసీపీ అనుకూల మీడియాలో సూళ్లూరుపేట చెందిన పారిశ్రామికవేత్త గంగాప్రసాద్ సత్యవేడు నియోజకవర్గంలో పెత్తంన చలాయిస్తున్నారని వరుస కథనాలు ప్రచురిత మయ్యాయి. దీనిపై స్పందించిన శ్రీపతిబాబు స్థానిక టీడీపీ మండల అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి నివాస గృహంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆ కథనాలను ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగాప్రసాద్ 30 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నారన్నారు. ఏనాడు ఏ పదవులు ఆశించకుండా పార్టీకి నిస్వార్థంగా ఆయన సేవలు చేస్తున్నారని తెలిపారు. సమావేశంలో నియోజకవర్గ టీడీపీ నాయకులు, అధ్యక్షులు, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాసులు యాదవ్, రామాంజుల నాయుడు, గోపినాథ్‌రెడ్డి, తిరుమలరెడ్డి, పరమశివం, నరసరాజు, ఎండీ కుమార్, షణ్ముగం, చిన్న, శశి నాయుడు, దిలీప్‌పాల్గొన్నారు.

మట్టి మాఫియాను సహించం...5 టిప్పర్ లారీల సీజ్

సత్యవేడు, నవంబరు 5 ప్రభాతవార్త: ఎట్టి పరిస్థితుల్లోను తాము మట్టి మాఫియాను సహించేది లేదని స్థానిక పోలీసులు మరోమారు నిరూపించారు. మండలం నుంచి అక్రమంగా తమిళనాడుకు టిప్పర్ లారీల్లో మట్టిని తరలిస్తుండగా సత్యవేడు ఎస్ఐ ఓ.రామస్వామి నిఘా పెట్టి పట్టుకోవడం జరిగింది. ఆ మేరకు ప్రజలు, ఆయా ప్రాంతాల గ్రామస్తులు చైతన్యంతో ముందుకు నడిచి అక్రమాల కట్టడికి తమతో సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి

- ఇన్‌చార్జి పంచాయతీరాజ్ డీఈ గోపి ఆదేశాలు

సత్యవేడు, నవంబరు 5 ప్రభాతవార్త: ఉపాధిహామీ పథకం కింద మంజూరైన పనులను యుద్ధ ప్రాతిపదికన మొదలు పెట్టాలని సత్యవేడు పంచాయతీరాజ్ ఇన్‌చార్జి డీఈ గోపి ఆదేశించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. డీఈ మాట్లాడుతూ మండలంలో ఉపాధిహామీ పథకం కింద రూ.2 కోట్

ముందస్తు సునామీ విపత్తులపై మాక్ డ్రిల్

వాకాడు, నవంబర్ 5 ప్రభాతవార్త : వాకాడు మండలం తూపిలిపాలెం గ్రామంలోని మంగళ వారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ముందస్తు సునామీ విపత్తులపై తహశీల్దార్ రామయ్య అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ డిసెంబర్ వర్షాకాలంతో పాటు వరదలు తుఫానులు, సునామి వచ్చేముందు తీసుకోవాలని జాగ్రత్తల గురించి ఆయన వివరంగా తెలిపారు. టిడిపి అధ్యక్షుడు మధురెడ్డి మాట్లాడుతూ గతంలో సునామీ ప్రభావంతో అనుకొని సంఘటనలు జరిగాయని, ముందుచూపుతో అధికారులు విపత్తులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలన్నారు. పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ సముద్ర తీరం వద్ద నివసిస్తున్న ప్రతి ఒక్కరూ పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం ఏపిఎస్‌డిఆర్‌ఎఫ్ ఆద్వర్యంలో విపత్తులపై ప్రతినిధులు మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో అన్నపూర్ణరావు, ఎస్సై నాగబాబు, మెరైన్ ఎస్ఐ సౌమ్య, ఇరిగేషన్ ఏఈ కృష్ణయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుమాంజలి, డిప్యూటీ తహశీల్దార్ సందీప్ కుమార్, ఏవో దీప, ఫైర్ సిబ్బంది, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు వెంకట రమణయ్య, కాపులు మహేంద్ర, గోవిందయ్య, సుబ్రమణ్యం వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తయారీ రంగంలో విప్లవాత్మక మార్పులు

కోట, నవంబర్ 5 ప్రభాతవార్త : కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో జరుగుతున్న అటల్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా రెండవ రోజు మంగళవారం ముఖ్య అతిథిగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యూనివర్శిటీ మాజీ ఉపకులపతి, ఆంధ్రా యూనివర్శిటీ మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ కె.రాంజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ మిషన్ లెర్నింగ్ మరియు ఫైలెట్ ఎలిమెంట్ ఎనాలసిస్‌ల అనుసంధానంతో వైమానిక రంగంలో త్రీడీ ప్రింటింగ్ టెక్నాలజీ ఉపయోగించి తయారు చేసే పలు విడిభాగాల ద్వారా ఇంధన సామర్థ్యాన్ని ఎంతో మెరుగుపరుచుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్‌ఆర్ విక్రమ్‌కుమార్, డాక్టర్ పి.శ్రీహరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు అతిథి రాంజీకి డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి సన్మానించి జ్ఞాపిక అందజేశారు.

దామానెల్లూరులో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

సూళ్లూరుపేట, నవంబర్ 5 ప్రభాతవార్త : సూళ్లూరుపేట మండలం దామానెల్లూరు గ్రామంలో తిరుపతి స్విమ్స్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. మంగళవారం శ్రీబాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అంకాలజీకి చెందిన ప్రత్యేక వైద్యుల బృందం పేర్నాడు పిహెచ్‌సి పరిధిలోని దామానెల్లూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కిమ్స్ బస్సు ద్వారా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. రాష్ట్రప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు వేగవంతంగా చేపడుతున్నట్లు వైద్యబృందం తెలిపారు. మహిళలకు మమోగ్రాం, ప్యాప్స్ నీర్ పరీక్షలు, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్‌కు సంబంధించి పరీక్షలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 7వ తేదీన దామారాయి, 8న తడ పిహెచ్‌సి పరిధిలోని గ్రద్దగుంటలో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తామని పేర్నాడు వైద్యాధికారి డాక్టర్ ఎస్.రమణయ్య తెలిపారు. స్విమ్స్ శ్రీబాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అంకాలజి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మావతి, సర్పంచ్ రమణమ్మ, హేమబూషణం, వెంకటయ్య, ఎఎన్‌ఎం మాధవి, సూపర్‌వైజర్ చంద్రస్వామి, కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ ఛైర్మన్ బిఆర్.నాయుడుకు గణనాథుని ప్రసాదాలు

కాణిపాకం, నవంబర్ 5 ప్రభాతవార్త: తిరుమల తిరుపతి దేవస్థానం బొల్లినేని రాజగోపాల్ నాయుడు (బిఆర్.నాయుడు)కు సత్యప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి ప్రసాదాలను ఆలయ అధికారులు మంగళవారం అందజేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్‌గా బుధవారం ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా ఆయన స్వగ్రామం పెనుమూరు మండలం పూనేపల్లెకు విచ్చేసిన బిఆర్.నాయుడును పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ ఆధ్వర్యంలో ఆలయ ఈఓ పట్టెం గురుప్రసాద్, అర్చకులు మర్యాదపూర్వకంగా కలసి స్వామివారి తీర్థ, ప్రసాదాలను, శేషవస్త్రాలను అందజేశారు. అలాగే వేదపండితుల ఆశీర్వచనం అందజేశారు. ఈకార్యక్రమంలో దేవస్థానం మాజీ ఛైర్మన్ మణినాయుడు, ఆలయ అర్చకులు, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ

-భవన పరిస్థితులపై విద్యార్థులు ఫిర్యాదు-పరిష్కారానికి కృషి చేస్తామంటు ఎమ్మెల్యే హామీ

పలమనేరు,నవంబర్ 5 ప్రభాతవార్త: పలమనేరు పట్టణంలోని సంక్షేమ వసతి గృహాలను మంగళవారం పలమనేరు ఎమ్మెల్యే అమర నాథరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఉదయం 7 గంటలకు స్థానిక ఎస్సీ,బీసి,మహిళ వసతి గృహాలను ఆయన తనిఖీ చేశారు.గుడియాత్తం రోడ్డు లోని బీసి వసతి గృహాని తనిఖీ చేయు సమయంలో విద్యార్థులు వసతిగృహంలోని కొన్ని గదులలో వర్షపు నీరు వస్తుందని తెలిపారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే వసతిగృహాని పుర్తిగా పరిశీలించి వసతి గృహానికి కావలసిన వసతులను కల్పింస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ పట్టణంలో ఉన్న ఎస్సీ,బీసి వసతి గృహాలు నిర్మించి దశాబ్దాలు గడుస్తున్నాయని భవనాలు మరమ్మత్తులు చేయల్సి ఉందన్నారు. ఎస్సీ బాలికల కొరకు నూతన వసతి భవనాన్ని నిర్మించనున్నామన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో నూతన భవనం ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేపట్టామని త్వరలో నూతన భవన నిర్మాణంతో పాటు విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్ ఏఈ విద్యాసాగర్,పలమనేరు సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్‌వి బాలాజీ,పట్టణ నాయకులు ఆర్‌బిసి కుట్టి,గారి బాబు,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సిఎం సమక్షంలో తెదేపాలో చేరిన మున్సిపల్ ఛైర్మన్

- మున్సిపల్ ఛైర్మన్.. కౌన్సిలర్ పదవికి సైతం రాజీనామా !!

కుప్పం, నవంబర్ 5 ప్రభాతవార్త : 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన వైఎస్సార్సీకి కుప్పం నియోజకవర్గంలో మరో గట్టి షాక్ తగిలింది. కుప్పం మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ మంగళవారం సిఎం చంద్ర బాబు నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. మంగళవారం ఉదయం సిఎం చంద్రబాబును డా॥ సుధీర్ ఉండవల్లిలోని సిఎం స్వగృహంలో తన సతీమణి శ్రీప్రియతో సహా కలిశారు. ఈసందర్భంగా సిఎం చంద్రబాబు పార్టీ కండువా కప్పి డా॥ సుధీర్‌ను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాగా కుప్పం మున్సిపల్ ఛైర్మన్‌తో పాటు కౌన్సిలర్ పదవికి సైతం తాను రాజీనామా చేస్తున్నట్లు ఛైర్మన్ డా॥ సుధీర్ ప్రకటించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ, సమన్వయకమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఎపిఎస్‌ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధికి తోడ్పడండి

-ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్

పుత్తూరు, నవంబరు 5 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అనుకూల వాతావరణం ఏర్పడిందని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ అన్నారు. అందువల్ల రాష్ట్రాభివృద్ధి కోసం తోడ్పడాలని అమెరికాలోని ప్రవాసాంధ్రులకు, పారిశ్రామికవేత్తలకు ఆయన పిలుపునిచ్చారు. అమెరికా పర్యటనలో వున్న ఆయన అయోవా స్టేట్ ట్రెజరర్ రాబీ స్మిత్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పలువురు పారిశ్రామిక వేత్తలు, వైద్యులు, వ్యాపారవేత్తలతో జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేయనున్న పారిశ్రామిక విధానాన్ని వివరించారు. ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలు తెలిపారు. వీరితో పాటు ఎన్‌ఆర్‌ఐలు ఆరి నవీన్, బండా హరి, కొమ్మినేని విజయ్, డాక్టర్ కుమార్ తదితరులున్నారు.

టీటీడీ ఛైర్మన్‌కు ఘన స్వాగతం

రేణిగుంట, నవంబరు 5 ప్రభాతవార్త: టీటీడీ నూతన ఛైర్మన్‌గా నియమితులైన బి.ఆర్. నాయుడు (బొల్లినేని రాజగోపాల్ నాయుడు)కు రేణిగుంట విమానాశ్రయంలో మంగళవారం ఘన స్వాగతం లభించింది. హైదరాబాద్ నుంచి రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఆయనకు విమానాశ్రయంలో చిత్తూరు ఎంపీ దగ్గుముల్ల ప్రసాదరావు, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే వెంకట సుధీర్‌రెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీ మోహన్, శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి కోట వినుత, టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దాలర్స్ దివాకర్‌రెడ్డి, టీడీపీ సీనియర్ నేత దొరబాబు, తిరుపతి పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షుడు చెర్లోపల్లి సుబ్రహ్మణ్యంరెడ్డి, రేణిగుంట టీడీపీ మండల అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, టీడీపీ రేణిగుంట సీనియర్ నేతలు డి.పుష్పనాథం,నవాబు, అంబికాపతి యాదవ్, జనసేన నేత కోట చంద్రబాబు పెద్ద సంఖ్యలో అభిమానులు స్వాగతం పలికారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బి.ఆర్.నాయుడుకు శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్వీశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం బి.ఆర్.నాయుడు రోడ్డు మార్గంలో తన స్వగ్రామానికి బయలుదేరారు.

రుద్ర పాదాల వద్ద శుభ్రతను పట్టించుకోని అధికారులు

శ్రీకాళహస్తి నవంబర్ 5 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయం తరఫున మంగళవారం నిర్వహించిన 'నాగుల చవితి సందర్భంగా' రుద్రపాదాల వద్ద అధికారులు, సిబ్బంది కనీసం శుభ్రత గురించి పట్టించుకోలేదనే విమర్శలు చోటు చేసుకున్నాయి. సాధారణంగా నాగుల పుట్ట వద్ద ప్రతి ఏడాది ఎంతో శుభ్రంగా భక్తి భావం ఉట్టిపడేటట్లు ఏర్పాట్లు చేసే వారు. రెండేళ్ళ పాటు గత ప్రభుత్వ హయాంలో ధర్మకర్తల మండలి ఉండగా చైర్మెన్ సారధ్యంలో చక్కగా ఏర్పాట్లు చేసే వారు. అంతేకాక చక్కగా షామియానాలు వేసి మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా పూజలు నిర్వహించే వారు. మంగళవారం ఆలయం తరఫున నాగశిలలకు షోడషాభిషేకాలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ నాగశిలలకు అభిషేకించారు.ఏర్పాట్లను ఎఇఓ లోకేష్‌రెడ్డి,ఎస్ఓ నాగభూషణం యాదవ్ పర్యవేక్షించారు.

అపరిశుభ్రత...పిచ్చిమొక్కలు:

శ్రీకాళహస్తీశ్వరాలయం ధార్మిక కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారు. 40 రోజుల పాటు ఆలయాన్ని పరిపాలించిన తిరుపతి ఆర్‌జెసి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ ఉత్సవాలంటే ఇలా ఉండాలనే విధంగా వ్యవహరించారు. ప్రస్తుతం కొత్త ఇఓ, అయితే ఏర్పాట్లను చేయాల్సింది సిబ్బంది. నాగశిలల మధ్య ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించలేదు. సుమారు నాలుగైదు లైన్లులో నాగశిలలు వుంటే, పిచ్చిమొక్కల వలన వాటి మధ్యకు వెళ్ళడానికి దారిలేక పోయింది. కనీసం అక్కడ అడ్డదిడ్డంగా పడి ఉన్న శిలలు, పటాలను తొలగించలేదు. దాంతో వచ్చిన మహిళలు ఏర్పాట్లపై విమర్శించారు.

సంప్రదాయ పద్ధతులను ఆనుసరిస్తే... అధిక దిగుబడులు

శ్రీకాళహస్తిరూరల్ నవంబర్ 5 ప్రభాతవార్త : వ్యవసాయ దివ్యక్షేత్రంగా విరాలజిల్లుతున్న శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి మండలంలోని గ్రామాల్లో విస్తారంగా రబీసీజన్‌లో వరి పంటను పండిస్తారు.ఈ నేపథ్యంలో మంగళవారం మండలంలోని ముచ్చివోలు గ్రామంలో ఎడిఏ రమేష్‌రెడ్డి సారధ్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. రైతులకు క్షేత్ర స్థాయిలో పలు సూచనలు చేసారు. ముఖ్యంగా వరిని విస్తారంగా పండించే గ్రామాల్లో ముచ్చివోలు మొదటి స్థానంలో ఉందని అయితే ఇక్కడ సంప్రదాయ పద్ధతిలో వ్యవసాయం చేయాలన్నారు.భూసారానికి తగ్గట్లు వంగడాలను ఎన్ను కోవాలని సూచించారు.అంతేకాక పంటల్లో అధికంగా ఎరువుల వాడకాన్ని తగ్గించాలని సూచించారు.సంప్రదాయ వ్యవసాయం వల్ల అధికలాభాలున్నాయని రమేష్‌రెడ్డి వివరించారు.రైతులు అవగాహన కల్గి వ్యవసాయం చేస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నాయని కాబట్టి వ్యవసాయ పనులు చేపట్టాలని రమేష్‌రెడ్డి సూచించారు. ముచ్చివోలు రైతు సేవా కేంద్రం సారధ్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఎఇఓ సుధాకర్‌రెడ్డి, అగ్రికల్చరల్ అసిస్టెంట్ గౌతమి యూనిట్ ఇంచార్జి సానం పూరి నరసయ్య, బూత్ ఇన్‌చార్జిలు పుల్లూరు మురళిమోహన్‌రెడ్డి, పాఠశాల చైర్మెన్ మునిరామయ్య, బూత్ ఇన్‌చార్జి మల్లికార్జున, ఎస్ నారాయణ,ఐటిడిటిసి ఇన్‌చార్జి విజయభాస్కర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వార్తకు స్పందనతో... శ్రీసిటీ ప్రజలు కార్మికుల హర్షం

సత్యవేడు, నవంబరు 5 ప్రభాతవార్త: సత్యవేడు శ్రీసిటీలో పుత్తూరు రవాణాశాఖ అధికారులు మెరుపు దాడులు కొనసాగిస్తున్నారు. ప్రధానంగా ఈ ప్రాంతంలో నడుస్తున్న కొన్ని వాహనాలకు నడుస్తున్న కొన్ని వాహనాలకు ఎటువంటి ఆర్సీలు, ఇన్సూరెన్సులు, ఫిట్నెస్ వంటివి లేకుండా తిప్పుతున్నారని సామాజిక మాధ్యమాల్లోను, పలు దినపత్రికల్లో కథనాలు వచ్చాయి. పరిశ్రమల యాజమాన్యం కూడా ఈ వాహనాల విషయాల్లో పెద్దగా పట్టించుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఈ కారణంగా ప్రమాదాలు జరిగితే తీవ్రంగా గాయపడ్డ బాధిత కుటుంబాలకు తీవ్ర అన్యాయం జరిగి తీరుతుందని పలు సంఘటనల్లో రుజువైంది. ఇదే అంశాన్ని తీవ్రంగా పరిగణంలోకి తీసుకుని భద్రత లేని ప్రయాణం, వాహనాల యాజమాన్యం నిర్లక్ష్యంపై సామాజిక మాధ్యమాల్లో కథనాలు వచ్చింది. ఈ నేపథ్యంలో పుత్తూరు ఆర్టీవో చంద్రశేఖర్ రెండు రోజులుగా శ్రీసిటీ పరిధిలో మెరుపు దాడులు కొనసాగిస్తున్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు, ఫిట్నెస్ లేని వాహనాలు, ఇన్సూరెన్స్ లేని వాహనాలు, టాక్సీ చెల్లించని వాహనాలు పర్మినెంట్ లేని వాహనాలు గుర్తించడం జరుగుతోంది. శ్రీసిటీ పరిధిలో కీలక మలుపుల్లో ఆర్టీవో తనిఖీలు చేస్తున్నారు. శని, సోమవారాల్లో ఈ తనిఖీలు ముమ్మరంగా సాగుతున్నాయి. సుమారు 43 కేసులు నమోదు అయినట్లు సమాచారం. ఇందుకు సంబంధించి మొత్తం అపరాధ రుసుంగా రూ.2.37 లక్షల వరకు వసూలు చేసినట్లు సమాచారం.

CHANGE OF NAME

I, **PATAN MOHAMMAD HARUN,** S/o MD. Zarif Ahmad, resident of D.No.6-254, MG Street, Srikalahasti, have changed my name from **PATAN MOHAMMAD HARUN** to **MOHAMMAD HAROON**. Hence forth I would be known by the name of **MOHAMMAD HAROON** for all the future purposes.

ANDHRA PRADESH INDUSTRIAL INFRASTRUCTURE CORPORATION LTD.
(AN UNDERTAKING OF A.P. GOVT.) ZONAL OFFICE,PADMAVATHI NILAYAM, C/O. COLLECTORATE, 7TH FLOOR, BLOCK-A, ROOM NOS 701 TO 710, TIRUPATI, email : zm.tir.apiic@nic.in, Cell No.: 98489 33879

APIIC The Future is Now

'e' PROCEMENT TENDER NOTICE

Tender Notice No.06 &07/ZM-TPT/APIIC/ 2024-25/Dt:04.11.2024

Zonal Manager, APIIC Limited, Tirupati invites bids for the following works:

06.Name of the Work : Repairs & Maintenance of Certain Portion of Internal Roads at Industrial Park, Gajulamandyam, Renigunta Mandal, Tirupati District, Under IALA for the year 2024-25 **ECV : Rs. 31,11,103.32**

07.Name of the Work : Construction of RCC Drain at IHC Gajulamandyam, Gajulamandyam Village, Renigunta Mandal, Tirupati District under IALA for the year 2024-25 **ECV : Rs. 7,82,612.12**

Bid download starts Date : 06.11.2024 at 3.30 PM. Last date for submission of Bids : 20.11.2024 Upto 04.30 PM. The details of tender notice and bid documents can be downloaded from website **www.apeprocurement.gov.in**

Sd/- ZONAL MANAGER, APIIC LTD., TIRUPATI

అమానవీయ ఘటనలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి : ఎంపీ

చిత్తూరు, నవంబర్ 5 ప్రభాతవార్త: రాష్ట్రంలో జరుగుతున్న అమానవీయ సంఘటనలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో తాజాగా జరుగుతున్న హత్యలు, అత్యాచార ఘటనలపై ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో రోజు రోజుకు హత్యలు, అత్యాచారాలు మితిమీరుతున్నాయన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారులపై జరుగుతున్న ఆఘాయిత్యాల నేపథ్యంలో పౌర సమాజం, తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో చిత్తూరు జిల్లా తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్, వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు సునీల్, టిడిపి యాదవ సాధికార సమితి జిల్లా అధ్యక్షులు శ్రీధర్‌యాదవ్, మాజీ ఎంపిటిసీ తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు

కార్వేటినగరం,నవంబరు 5 ప్రభాతవార్త: కార్వేటినగరం ఎక్సైజ్ పరిధిలో చిత్తూరు ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది బెల్ట్‌షాపు నిర్వాహకులపై మెరుపుదాడులు నిర్వహించి ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేసి ముఫై మద్యం బాటిళ్ళను స్వాధీనపరిచినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్ఐ పృథ్వీరాజ్ తెలిపారు. చిత్తూరు డివిజన్ ప్రొహిబిషన్,ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమీషనర్ శ్రీనివాస ఆచ్చారి ఆదేశాల మేరకు ఎక్సైజ్‌ఇన్‌స్పెక్టర్ జవహర్‌బాబు ఆధ్వర్యంలో కార్వేటినగరం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మంగళవారం బెల్ట్‌షాపుల నిర్వహు కులపై దాడులు నిర్వహించారు. దాడుల్లో వెదురుకుప్పం గ్రామానికి చెందిన యం.మునస్వామిరెడ్డి, గెరిగదొనకు చెందిన సి.పరమశివ ముద్దాయిలను అరెస్టు చేసి వారివద్ద నున్న ముఫై మద్యం బాటిళ్ళను సీజ్ చేసినట్లు తెలిపారు. అక్రమంగా సారా,మద్యం వ్యాపారాలపై పిర్యాదులకు 9182541299, 8688122134 నంబర్లకు తెలియజేయవచ్చన్నారు. దాడుల్లో హెడ్ కానిస్టేబుల్స్ టి.మునిసుందరం, బి.యం.కృష్ణయ్య, హేమాద్రి, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

శ్రీ కట్ట పుట్టాలమ్మ దేవస్థానం అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకారం

రేణిగుంట, నవంబరు 5 ప్రభాతవార్త: రాష్ట్రంలోనే అతి మహిమాన్విత దేవతగా ప్రఖ్యాతి గాంచిన రేణిగుంట మండలం కరకంబాడి శ్రీ కట్ట పుట్టాలమ్మ దేవస్థానం అభివృద్ధి కమిటీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సమక్షంలో మంగళవారం అమ్మవారి దేవాలయం వద్ద ప్రమాణ స్వీకారం చేశారు. చైర్మన్‌గా కరకంబాడికి చెందిన పాడి రాజేంద్ర, కార్యదర్శిగా మోహన్, కోశాధికారిగా శీను, వైస్ ప్రెసిడెంట్ నాగరాజారెడ్డి, జాయింట్ సెక్రటరీ నాగేశ్వరరావు, లీగల్ అడ్వయిజర్ సుధాకర్, ఎగ్జిక్యూటివ్ నెంబర్లు హరికృష్ణ, సుబ్రహ్మణ్యం, రామనారాయణ, ధనంజయలు, ముని రాజా, భాస్కర్‌రెడ్డి, మోహన్, బల కుమార్‌లను ఎమ్మెల్యే సమక్షంలో ఏకగ్రీవ తీర్మానం ద్వారా ఎన్నుకున్నారు. వారి చేత ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్నికైన వారు బొజ్జల సుధీర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ప్రమాణ స్వీకార మహోత్సవంలో తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షుడు చెర్లోపల్లి సుబ్రహ్మణ్యంరెడ్డి, రేణిగుంట మండల టీడీపీ అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, టీడీపీ సీనియర్ నేతలు బుజ్జినాయుడు, కె.వి.చలం, నెల్లూరు సుబ్రహ్మణ్యం, అగ్రహారం భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ నాయుడుకి నేండ్రగుంట వద్ద స్వాగతం

పాకాల, నవంబర్ 5 ప్రభాతవార్త : చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం నేండ్రగుంట వద్ద టీవీ 5 ఛైర్మన్ బిఆర్ నాయుడుకి మండల టిడిపి నాయకులు, మహిళ నాయకురాలు, టిడిపి కుటుంబ సభ్యులు, పాకాల జడ్పిటిసి నంగా పద్మజా బాబురెడ్డిలు కలిసి మంగళవారం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. తిరుపతి విమానాశ్రయం నుండి నేండ్రగుంట మీదుగా స్వగ్రామ దిగువ పూలేపల్లికి టీవీ 5 ఛైర్మన్ బిఆర్ నాయుడు వెళ్తుండగా మార్గమధ్యంలో నేండ్రగుంట వద్ద టిటిడి బోర్డు ఛైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు బోయపాటి నాగరాజు నాయుడు, పాకాల జడ్పిటిసి నంగా పద్మజారెడ్డి, మాజీ ఎంపిపి చాముండేశ్వరి, చంద్రగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సావిత్రి, బొల్లినేని మహేష్, సోంపల్లి, ఉమాపతి నాయుడు, పాటూరు మోహన్, స్థానిక టిడిపి నేతలు శాలువాలు కప్పి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఉదయం టిటిడి పాలక మండలి ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆశీసులు అందుకున్న బిఆర్ నాయుడు

తిరుచానూరు, నవంబర్ 5 ప్రభాతవార్త : తిరుచానూరు పద్మావతి అమ్మవారిని తితిదే ఛైర్మన్‌గా నియమితులైన బిఆర్ నాయుడు దర్శించుకున్నారు. ఆయనను తిరుపతి జేఈవో వీరబ్రహ్మం ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేశారు. ముందుగా ధ్వజ స్థంభం నమస్కరించి ప్రత్యేక దర్శనంలో పాల్గొన్నారు. అనంతరం హుండీలో కానుకలు సమర్పించి అమ్మవారి మొక్కులు చెల్లించారు. తరువాత ఆశీర్వాద మండపం వద్ద జేఈవో తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి అమ్మవార్లకు ప్రత్యక్షంగా సేవచేసే అవకాశం కలగడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. స్వామి అమ్మవార్ల సేవలు సామాన్య భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవడమే ప్రధాన లక్ష్యం అని తెలియజేశారు. అనంతరం ఆలయం వెలుపులు కూట